సాక్షి 24|7
ప్రకాశం
ఆదివారం 27-8-2017

వర్షాల జోరు



రాచర్ల మండలం రామన్నకతువ వద్ద ప్రవహిస్తున్న గుండ్లకమ్మ

- జిల్లాలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వానలు
- గిద్దలూరు ప్రాంతంలో గుండ్లకమ్మ ఉధృతి
- పలు కుంటలు, వాగులు, చెరువులకు నీరు
- ఖరీఫ్ పంటలకు ప్రాణం పోసిన వర్షం
- రొయ్యల చెరువులకు మరింత ఉపయోగకరం

సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

జిల్లాలో రెండు రోజులుగా వర్షాలు జోరందుకున్నాయి. చెరువులు, కుంటలు వర్షపు నీటితో జలకళను సంతరించుకున్నాయి. వాతావరణం చల్లబడింది. పంటలు ప్రాణం పోసుకుంటున్నాయి. శుక్ర, శనివారాల్లో జిల్లాలో కనిగిరి మినహా పదకొండు నియోజకవర్గాల్లో వర్షాలు కురిశాయి. శుక్రవారం సంతమాగులూరులో అత్యధికంగా 96.2 మిల్లీ మీటర్ల వర్షం కురవగా శనివారం బల్లికురవలో 89.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. త్రిపురాంతకం, కురిచేడు, రాచర్ల, శింగరాయకొండ, కందుకూరువేటపాలెం, జె. పంగులూరు, మార్టూరు, పర్చూరు, చినగంజాం, ఇంకొల్లు, అద్దంకి, కారంచేడు తదితర ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిశాయి. పర్చూరు నియోజకవర్గంలో కుంటలు, చెరువులకు నీరు చేరింది.

గుండ్లకమ్మకు నీరు..

అద్దంకి నియోజకవర్గంలో రెండేళ్ల తరువాత గుండ్లకమ్మ వాగుకు నీరు చేరింది. గుండ్లకమ్మ నదిపై ప్రాంతాల్లో వర్షం పడటంతో మల్లవరం వద్ద గుండ్లకమ్మ రిజర్వాయర్‌లోకి నీరు చేరింది. ప్రస్తుతం 0.510 టీఎంసీల నీరు రిజర్వాయర్‌కు చేరుకుందని, ప్రస్తుతం 19.500 మీటర్ల ఎత్తున నీరు ఉన్నట్లు ఏఈ తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గంలో భారీ వర్షం కురిసింది. రాజర్ల మండలంలో గుండ్లకమ్మ వాగు ఉధృతంగా ప్రవహించింది. కంభం చెరువుకు నీరు చేరుతోంది. రామన్న కతువ నిండింది. చీరాల నియోజకవర్గంలో భారీ వర్షం కురిసింది. నారుమడులు నీట మునిగాయి. గాలివానకు చెట్లు నేలకొరిగాయి. ఈ వర్షాలతో కంది, పత్తి, సజ్జ, జొన్న పంటలకు మరింత అనుకూలం, బోరుబావుల కింద వరినాట్లు వేసుకోవచ్చు. మిరపనాట్లకు మరింత

- మిగతా 2లో ▶

పార్వతినందనా.. నమో నమః



జిల్లాలో వినాయక చవితి సందడి షురూ అయింది. కమిటీలుగా ఏర్పడిన యువత గణపతి మండపాల్లో సంబరాలు చేస్తున్నారు. వివిధ రూపాల్లో కొలువైన గణాధిపతిని భక్తులు కొలిచి తరించారు. ఈ ఏడాది రసాయనాలకు తావులేని పర్యావరణ హిత విగ్రహాలను పూజించేందుకే ప్రజలు మొగ్గు చూపారు. ఒంగోలు నగరంలోని రంగుతోటలో 5116 మట్టి ప్రతిమలతో ఏర్పాటు చేసిన 30 అడుగుల లంబోదరుడి విగ్రహం ఆకట్టుకుంది.

- మరిన్ని చిత్రాలు సెంటర్‌స్ప్రెడ్‌లో..

ఈదర.. ఆవేదన

- పీడీసీసీ బ్యాంకు చైర్మన్ పదవికి ఈదర మోహన్ రాజీనామా
- ఆర్‌సీఎస్ వేధింపులు తాళలేకేనంటూ వివరణ
- సహకారశాఖ మంత్రికి రాజీనామా పత్రం
- తొమ్మిది కారణాలను చూపుతూ లేఖ

16లో



పీడీసీసీ బ్యాంకు కార్యాలయం (ఇన్‌సెట్)లో ఈదర మోహన్‌బాబు

తాగునీటి సమస్య పరిష్కరించాలి

- 6లో ▶

బాణసంచా గోడౌన్ దగ్ధం

- 7లో ▶

గుండ్లకమ్మ పర్యాటకానికి రూ. 2.6 కోట్లు

- 11లో ▶

వానొచ్చె.. వరదొచ్చె...


మల్లవరం వద్ద గుండ్లకమ్మ జలకళ


చోళ్లవీడు బ్రిడ్జి వద్ద పరవళ్లు తొక్కుతున్న గుండ్లకమ్మవాగు


గిద్దలూరు మండలం నంద్యాల రోడ్డులో ప్రవహిస్తున్న సగిలేరు


కంభం చెరువుకు తరలిపోతున్న గుండ్లకమ్మ నీరు


అద్దంకిలో...


రంగస్వామి దేవస్థానం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ


గిద్దలూరు మండలంలో వర్షం నీటితో నిండిన గుండ్లమోటు ప్రాజెక్టు


ఇంకొల్లు మండలం నాగండ్ల సమీపంలో కప్పల వాగు...


కురిచేడులో నీట మునిగిన దుకాణం

- జిల్లావ్యాప్తంగా వర్షాలు
- 22.2 మిల్లీమీటర్ల సగటు వర్షం
- వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ, తదితర వాగులు
- పలు ప్రాంతాలు జలమయం

ఒంగోలు టౌన్ :

జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శనివారం సగటు వర్షపాతం 22.2 మిల్లీమీటర్లుగా నమోదైంది. ప్రాంతాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బల్లికురవ 89.2 మిల్లీమీటర్లు, వేటపాలెం 85.8, జే పంగులూరు 73.3, మార్టూరు 66.8, పర్చూరు 65.2, చినగంజాం 58.2, ఇంకొల్లు 55.4, అద్దంకి 51.2, కారంచేడు 51.2, త్రిపురాంతకం 40.6, యద్దనపూడి 34.4, అర్ధవీడు 33.2, సంతమాగులూరు 32.4, యర్రగొండపాలెం 30.6, కంభం 30.4, కురిచేడు 29, బేస్తవారిపేట 24.2, ముండ్లమూరు 22.6, కొరిశపాడు 21.2, తాళ్లూరు 21.2, చీరాల 20, రాచర్ల 18.8, పెద్దారవీడు 18.4, కొత్తపట్నం 18, మద్దిపాడు 17, దొనకొండ 16, గిద్దలూరు 15.6, దర్శి 14.8, పొదిలి 12.6, సంతనూతలపాడు 12.4, పుల్లలచెరువు 12.4, టంగుటూరు 11.2, మార్కాపురం 11.2, హనుమంతునిపాడు 10.8, చీమకుర్తి 10.6, కొనకనమిట్ల 10.6, దోర్నాల 10.4, ఒంగోలు 10, నాగులుప్పలపాడు 8.2, పీసీపల్లి 7.2, కొమరోలు 7, కనిగిరి 6.6, వెలిగండ్ల 6.4, తర్లుపాడు 5.8, పొన్నలూరు 5.4, సింగరాయకొండ 5.2, గుడ్లూరు 4, సీఎస్ పురం 3.2, ఉలవపాడు 2.8, వలేటివారిపాలెం 2.6, జరుగుమల్లి 2.4, కందుకూరు 2, లింగసముద్రం 1.8, పామూరు 1.8, మద్రిపూడి 1.8, కొండపిలో 1.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107 మిల్లీమీటర్ల సగటు వర్షానికిగానూ ఇప్పటి వరకు 169.9 మిల్లీమీటర్లు నమోదైంది.

జిల్లాలో వర్షాల జోరు

మొదటి పేజీ తరువాయి

అనుకూలం. దానిమ్మ, బత్తాయి, నిమ్మ, కరివేపాకు తదితర ఉద్యానవన పంటలకు మరింత ఉపయోగకరంగా మారింది.

- గిద్దలూరు నియోజకవర్గంలో గత రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిశాయి. రాచర్ల మండలంలోని నెలమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయం వద్ద గల గుండ్లకమ్మ వాగు ఉధృతంగా ప్రవహించింది.దీంతో రామన్న కతువనిండి కంభం చెరువుకు భారీగా నీరు చేరుతోంది. యనమలేరు నుంచి గుండ్లమోటుకు నీరు చేరింది. దీని ద్వారా కంచిపల్లి చెరువుకు నీరు చేరింది. వర్షాలతో నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా మిరపనాట్లు వేసతున్నారు. బోరు బావుల కింద వరినాట్లు వేసేందుకు సమాయత్తమౌతున్నారు. ఈ వర్షం పత్తి, కంది, సజ్జ పంటలకు మరింత అనుకూలం.
- ఒంగోలు నగరంతో పాటు నియోజకవర్గ పరిధిలో భారీ వర్షం కురిసింది. వేరుశనగ పంటకు ఊపిరి పోసింది. కూరగాయల పంటలకు వర్షం మరింత అనుకూలం. రొయ్యల చెరువులకు వర్షం మేలు చేసింది. వరి నార్లు పోసుకునేందుకు అనుకూలం.
- దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, దర్శి, ముండ్లమూరు, తాళ్ళూరులలో పదునువర్షం కురిసింది. నియోజకవర్గంలో ప్రస్తుతం సాగులో ఉన్న కంది, పెసర, ప్రత్తి పంటలతో పాటు నిమ్మ, దానిమ్మ, బత్తాయి తోటలకు మరింత ఉపయోగకరం. ఈ వర్షంతో పెద్ద ఎత్తున కంది పంట సాగు చేసే అవకాశముంది.
- అద్దంకి ప్రాంతంలో గత రెండు రోజుల్లు మంచి వర్షం కురిసింది. కంది, ప్రత్తి, పశుగ్రాసం, జొన్నకు మంచి ఉపయోగకరం. బోర్ల కింద వరి నాట్లకు సిద్ధమయ్యేందుకు ఈ వర్షం ఉపయోగపడింది. ఈ వర్షంతో వరినాట్లతో పాటు పెద్ద ఎత్తున మిరప సాగు చేయనున్నారు. గుండ్లకమ్మ కు రెండేళ్ల తరువాత నీరు చేరింది.
- కందుకూరు నియోజక వర్గంలో పదునువర్షం కురిసింది. కందిపంటకు మేలు. పత్తి, మినుము, పెసర, నువ్వు పంటల సాగుకు అనుకూలం.
- కనిగిరి, కొండపి నియోజకవర్గాల్లో చిరు జల్లులు మాత్రమే కురిశాయి.
- పర్చూరు నియోజకవర్గంలో పదును వర్షం కురిసింది. చిన్న చిన్న వంకలు, కుంటలకు నీరు చేరింది. పొలాలు సైతం నీటితో నిండాయి. చెరువుల్లో కొద్దిపాటి నీరు చేరుతుంది. ఇప్పటి వరకు అరకొరగా పత్తి సాగు చేశారు.
- సంతనూతలపాడు నియోజకవర్గంలో ఒక మోస్తరు వర్షం. సజ్జ, కంది, జొన్న పంటలకు అనుకూలం. వరి నార్లు పోసుకునేందుకు అనుకూలం.
- మార్కాపురం నియోజకవర్గంలో శుక్రవారం పదును వర్షం కురిసింది.త నియోజకవర్గంలో ఇప్పటికే సాగులో ఉన్న ప్రత్తి, కంది, సజ్జ, జొన్న పంటలకు ఈ వర్షం ప్రాణం పోసింది. నెల వరకు పంటలకు ఇబ్బంది లేదు.

ఓటమి భయంతోనే దౌర్జన్యాలు

- టీడీపీకి పోలీసులు కొమ్ముకాయడం దారుణం
- రౌడీషీటర్లను పెంచి పోషిస్తున్న సీఎం చంద్రబాబు
- ప్రభుత్వంపై వైఎస్సార్ సీపీ నేతల ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న శింగరాజు, పక్కన ఇతర వైఎస్సార్ సీపీ నాయకులు

ఒంగోలు అర్బన్ :

నంద్యాల ఎన్నికల్లో ఓటమి భయంతోనే అధికార పార్టీ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు శింగరాజు వెంకట్రావు మండిపడ్డారు. ఈ మేరకు శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నంద్యాల ఎన్నికల అనంతరం ఈ నెల 21న శిల్పా చక్రపాణిరెడ్డిపై జరిగిన దాడిని వైఎస్సార్ సీపీ నేతలు ముక్తకంఠంతో ఖండించారు. వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయనుకున్న తరుణంలో టీడీపీ నేతలు బరితెగించి తుపాకులు, కత్తులతో స్వైర విహారం చేయడం దుర్మార్గమన్నారు. అధికార పార్టీ నేతల ఆగడాలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా పోలీసులు వారికి కొమ్ము కాయడం సిగ్గు చేటన్నారు. నంద్యాల ఎన్నికల్లో ఎక్కువ మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో అధికార పార్టీ ఆందోళనలో పడిందన్నారు. ఏమీ చేయలేక వైఎస్సార్ సీపీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై ధర్నాలు చేసే వైఎస్సార్ సీపీ నేతలను మాత్రం పోలీసులు అరెస్టులు చేసి సుదూర ప్రాంతాలకు తీసుకెళ్తున్నారని, అధికార పార్టీ నేతలు తుపాకులతో తిరిగినా పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనన్నారు. చంద్రబాబు రౌడీ పాలన మానుకొని సుపరిపాలన చేయాలని వెంకట్రావు హితవు పలికారు. లేకుంటే ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో వైఎస్సార్ సీపీ నేతల ప్రాణాలకు హాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రౌడీషీటర్లను ప్రోత్సహించి వారికి గన్‌మెన్లను నియమించడంపై శింగరాజు మండిపడ్డారు. పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జజ్జర ఆనందరావు మాట్లాడుతూ చంద్రబాబు హత్యారాజకీయాలు మానుకోవాలన్నారు. సీఎం స్వయంగా హింసాకాండని ప్రేరేపిస్తున్నాడనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఘటనకు సంబంధించి సాక్ష్యాలున్నా పోలీసులు స్పందించి కేసులు నమోదు చేయకుండా డ్రామాలు ఆడటం సిగ్గుచేటన్నారు. మహిళా విభాగం జిల్లా అధికార ప్రతినిధి బడుగు ఇందిర మాట్లాడుతూ టీడీపీ నేతలు ఇప్పటి వరకు మహిళలపై దాడులు చేశారని, సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ తుపాకులు, కత్తులతో రోడ్లపై స్వైరవిహారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రమణమ్మ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కటారి శంకర్, సేవాదళ్ నగర అధ్యక్షుడు వల్లెపు మురళి, మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు మీరావలి, నగర కార్యదర్శి అంజిరెడ్డి పాల్గొన్నారు.

తల్లిని వదిలించుకున్న బిడ్డలు

- పోలీసుల జోక్యంతో ఇంటికి చేరిన తల్లి



నిస్సహాయ స్థితిలో కోటమ్మ



తల్లిని ఇంటికి తీసుకెళ్తున్న కుమారుడు

సింగరాయకొండ : కన్నతల్లి భారంగా మారిందని బిడ్డలు ఆమెను వదిలించుకున్నారు. పోలీసుల జోక్యంతో చివరకు బిడ్డల చెంతకు చేరింది. ఈ సంఘటన నర్రావానిపాలెంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొనికి కోటమ్మకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు. కొడుకు స్వగ్రామంలో నివసిస్తుండగా ఓ కుమార్తె మూలగుంటపాడులో, మరో కుమార్తె కరేడులో నివసిస్తోంది. కోటమ్మ ఏడాది నుంచి అనారోగ్యంతో బాధపడుతోంది. కుమారుడు ఆదినారాయణ, కుమార్తె కోటేశ్వరమ్మ వద్ద నివసిస్తూ వస్తోంది. నెల నుంచి ఆరోగ్య పరిస్థితి క్రమంగా క్షీణిస్తోంది. ఇద్దరూ ఆమెను పట్టించుకోవడం మానేశారు. చేసేది లేక ఆ తల్లి యాచిస్తూ జీవిస్తోంది. శనివారం ఉదయం తల్లిని మార్కెట్ సెంటర్‌లో వదిలి వెళ్లిపోయారు. స్పందించిన ఎస్‌ఐ సీహెచ్ హజరత్తయ్య.. ఆదినారాయణను పిలిపించి అతడికి నచ్చజెప్పడంతో వెంటనే అతను తన తల్లి కోటమ్మను ఇంటికి తీసుకెళ్లాడు. స్థానికులు ఎస్‌ఐను అభినందించారు.

శిశువిహార్‌కు బాలిక

మార్కాపురం : స్థానిక కంభం రోడ్డులోని ఓ ప్రైవేటు చిన్న పిల్లల వైద్యశాలకు వారం రోజుల పాపను తల్లిదండ్రులు చికిత్స కోసం శనివారం రాత్రి తీసుకొచ్చారు. కొద్దిసేపటి తర్వాత పాపను అక్కడే వదిలి వెళ్లిపోయారు. ఆస్పత్రి యాజమాన్యం ఐసీడీఎస్ అధికారులు, పోలీసులకు సమాచారం ఇచారు. బాలికను ఒంగోలులోని శిశు విహార్‌కు తరలిస్తున్నట్లు రూరల్ సీడీపీఓ రమీజాభాను తెలిపారు. ఎస్‌ఐ శ్రీకాంత్ సమక్షంలో శిశువిహార్ మేనేజర్ శ్రీలతకు బాలికను అప్పగించినట్లు ఆమె పేర్కొన్నారు.

ప్రమాదంలో కూలీ మృతి



కొత్త సీతారాంపురం (హనుమంతునిపాడు) : పొట్ట కూటి కోసం వెళ్లిన యువకుడు అక్కడ జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం విజయవాడలో జరగగా శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు.. మండలంలోని కొత్త సీతారాంపురం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ (31) విజయవాడ కార్పొరేషన్‌లో చెత్త తరలించే పనికి ఇటీవల వెళ్లాడు. ట్రాక్టర్ ట్రక్కు కింద పడుకుని హైడ్రాల్ నట్లు బిస్తున్నాడు. మధ్యలో హైడ్రాల్ ఊడి పడటంతో హుస్సేన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చారు. మృతుడికి భార్య రసూల్‌బీ, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కూలి పనికెళ్లి కానరాని లోకానికి వెళ్లావని భార్య, కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అందరితో మంచిగా ఉండే హుస్సేన్ మృతితో బంధువుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పొలాల్లోకి దూసుకెళ్లిన ట్రావెల్స్ బస్సు

– త్రుటిలో తప్పిన ప్రమాదం



పొలంలోకి దూసుకెళ్లిన ట్రావెల్స్ బస్సు

యర్రగొండపాలెం : ప్రమాదవశాత్తు ట్రావెల్స్ బస్సు, కారు పొలాల్లోకి దూసుకెళ్లగా ప్రమాదాలు త్రుటిలో తప్పాయి. ఈ ఘటనలు వేర్వేరు ప్రాంతాల్లో శనివారం జరిగాయి. వివరాలు.. మేఘన ట్రావెల్స్‌కు చెందిన బస్సు హైదరాబాద్ నుంచి మార్కాపురానికి ప్రయాణికులతో వెళ్తోంది. మండలంలోని బోయలపల్లి సమీపంలో మలుపు వద్ద అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. బస్సులో ఉన్న ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. బస్సు అదుపుతప్పిన వెంటనే డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రయాణికులు పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. విద్యుత్ స్తంభం పక్క నుంచి బస్సు దూసుకెళ్లి అగిపోయింది.స్తంభాన్ని ఢీకొని ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని పలువురు ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇదే ప్రమాదం బోయలపల్లె చెరువు కట్టపై జరిగినా ప్రాణనష్టం జరిగి ఉండేదని తెలిపారు. కొద్దిసేపటి తర్వాత యర్రగొండపాలెం నుంచి మార్కాపురం వెళ్తున్న కారు మండలంలోని ఎస్.కొత్తపల్లికి సమీపంలో అదుపుతప్పి పొలాల్లో బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు. బస్సులోని ప్రయాణికులను పోలీసులు ఇతర బస్సుల్లో గమ్యస్థానాలకు తరలించారు. ఈ రెండు ఘటనలపై ఎవరూ ఫిర్యాదులు చేయలేదని ఏఎస్‌ఐ షేక్ రఫీఉద్దీన్ తెలిపారు.

ఒంగోలు ఏఎంసీ చైర్మన్ కారు బీభత్సం

ఒంగోలు క్రైం : అధికార పార్టీ నాయకుడు, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శింగరాజు రాంబాబు కారు నగరంలో శనివారం సాయంత్రం బీభత్సం సృష్టించింది. ఇందిరమ్మ కాలనీకి ఎదురుగా ఉన్న రాంబాబు ఇంటి నుంచి బయల్దేరిన కారు.. ఒంగోలు నగరంలోకి వెళ్లేందుకు ఒంగోలు–కొత్తపట్నం రోడ్డు మీదకు వచ్చింది. నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో మద్యం షాపునకు అతి దగ్గరలో రాంబాబు కారు డ్రైవర్ బీభత్సం సృష్టించాడు. రోడ్డు మీద ఎవరు వెళ్తున్నారు.. వెనుక ఎవరు వస్తున్నారన్నది పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు డ్రైవర్ కారు వేగాన్ని పెంచాడు. ఒంగోలు నుంచి కొప్పోలు వెళ్తున్న ఆటోను మొదట ఢీకొట్టాడు. ఆటోలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు చిన్నారులు ఉన్నారు. కారు ఢీకొట్టడంతో ఆటో ఫల్టీలు కొట్టింది. డ్రైవర్ సుబ్బారావుతో పాటు చిన్నారులకు గాయాలయ్యాయి. పేర్నమిట్టకు చెందిన వీరరాఘవరావు ద్విచక్ర వాహనంపై ఒంగోలు వస్తున్నాడు. అతడిని కారు ఢీకొట్టుకుంటూ వెళ్లి రోడ్డు పక్కన వెళ్తున్న మరో వృద్ధుడిని ఢీకొట్టాడు. ఇదంతా రెప్పపాటులో జరిగిపోయింది. ఇంత జరిగినా ఏమీ పట్టించుకోకుండా డ్రైవర్ కారును అత్యంత వేగంగా తీసుకెళ్లిపోయాడు. కారులో శింగరాజు రాంబాబు లేరని తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న ఆయన తన మనుషులను పురమాయించి క్షతగాత్రులను ఎవరికీ తెలియకుండా ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నట్లు సమాచారం. నగరంలోని ప్రైవేటు వైద్యశాలైతే మీడియా ప్రతినిధులు హడావుడి చేస్తారని భావించినట్లు సమాచారం. తాలూకా ఎస్‌ఐ దాసరి రాజారావు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ప్రమాదంలో ధ్వంసమైన ఆటో

తహసీల్దార్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం


గుండ్లసముద్రం (మర్రిపూడి) :

మర్రిపూడి తహసీల్దార్ ఎం.సుబ్బారావుకు శనివారం ప్రమాదం త్రుటిలో తప్పింది. వివరాలు.. తహసీల్దార్ సుబ్బారావు కార్యాలయంలో విధులు నిర్వహించిన అనంతరం తన కారులో పొదిలి బయల్దేరాడు. సరిగ్గా గుండ్లసముద్రం చెరువు కట్టకిందకు వెళ్లగానే కారు ముందు టైరు పంక్చరై అదుపుతప్పింది. పొదిలి నుంచి జువ్విగుంట వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. తహసీల్దార్ క్షేమంగా బయటపడగా ఆటోలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదంలో కారు, ఆటో ధ్వంసమయ్యాయి. కారు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం త్రుటిలో తప్పింది.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

ఒంగోలు నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల వివరాలు...

సర్వీస్ నంబర్	డిపో	బస్సు	నుంచి	వరకు	సమయం
5071	నెల్లూరు-1	సూపర్‌లగ్జరీ	చెన్నై	హైదరాబాదు	01.30
5051	నెల్లూరు-1	సూపర్‌లగ్జరీ	చెన్నై	హైదరాబాదు	02.30
5913	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	08.30
5909	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	జూబ్లీబస్‌స్టేషన్	9.15
5775	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	10.00
5316	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	ఎంజీబీఎస్	17.00
5773	రాపూరు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	సంగారెడ్డి	19.00
5868	ఒంగోలు	డీలక్స్	ఒంగోలు	బీహెచ్‌ఈఎల్	19.45
5905	కందుకూరు	డీలక్స్	కందుకూరు	సంగారెడ్డి	20.15
5055	నెల్లూరు-1	సూపర్‌లగ్జరీ	నెల్లూరు	హనుమకొండ	20.30
5925	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	20.30
5901	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	21.00
5053	నెల్లూరు-1	సూపర్‌లగ్జరీ	తిరుపతి	బీహెచ్‌ఇఎల్	21.00
5915	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	21.15
5860	కందుకూరు	డీలక్స్	గుడ్లూరు	బీహెచ్‌ఈఎల్	21.15
5979	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	21.30
5862	కందుకూరు	ఎక్స్‌ప్రెస్	పెదపవని	బీహెచ్‌ఇఎల్	21.40
5927	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	నేరేడుమిట్ట	21.45
5057	నెల్లూరు 1	సూపర్‌లగ్జరీ	నెల్లూరు	బీహెచ్‌ఇఎల్	21.45
5987	అద్దంకి	సూపర్‌లగ్జరీ	అద్దంకి	ఏఎస్‌ఆర్ నగర్	22.00
5981	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కూకట్‌పల్లి	22.00
5869	కందుకూరు	సూపర్‌లగ్జరి	కొండాపురం	జీడిమెట్ల	22.00
5067	రాపూరు	సూపర్‌లగ్జరీ	రాపూరు	బీహెచ్‌ఈఎల్	22.00
5858	కందుకూరు	సూపర్‌లగ్జరీ	గుడ్లూరు	నేరేడుమిట్ట	22.15
5993	కందుకూరు	సూపర్‌లగ్జరి	గుడ్లూరు	బీహెచ్‌ఈఎల్	22.15
48306	కందుకూరు	వెన్నెల	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	22.45
48603	ఒంగోలు	ఇంద్ర	ఒంగోలు	బిహెచ్‌ఈఎల్	22.30
5907	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	జూబ్లీ బస్‌స్టేషన్	22.30
5921	ఒంగోలు	సూపర్‌లగ్జరి	కామేపల్లి	బీహెచ్‌ఈఎల్	22.45
48600	ఒంగోలు	ఇంద్ర	ఒంగోలు	బీహెచ్‌ఈఎల్	23.00
5875	కందుకూరు	సూపర్‌లగ్జరి	కొండాపురం	బీహెచ్‌ఈఎల్	23.00
5262	వాకాడు	సూపర్‌లగ్జరి	వాకాడు	బీహెచ్‌ఈఎల్	23.00
5856	కందుకూరు	సూపర్‌లగ్జరి	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	23.10
5903	కందుకూరు	గరుడ	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	23.30
5063	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	తిరుపతి	బీహెచ్‌ఈఎల్	23.30
5059	నెల్లూరు 1	ఇంద్ర	నెల్లూరు	బీహెచ్‌ఈఎల్	23.45
5291	సూళ్లూరుపేట	సూపర్‌లగ్జరి	శ్రీహరికోట	బిహెచ్‌ఈఎల్	23.58
5150	వెంకటగిరి	సూపర్‌లగ్జరి	వెంకటగిరి	ఎంజీబీఎస్	23.58
5019	నెల్లూరు-1	గరుడ	చెన్నై	బీహెచ్‌ఈఎల్	23.59
బెంగళూరుకు...					
2637	కాకినాడ	గరుడ ప్లస్	కాకినాడ	బెంగళూరు	1.00
3758	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	బెంగళూరు	9.30
3764	ఆటోనగర్	సూపర్‌లగ్జరీ	ఆటోనగర్	బెంగళూరు	14.30
5844	చీరాల	డీలక్స్	చీరాల	బెంగళూరు	15.00
3878	విజయవాడ	సూపర్‌లగ్జరి	విజయవాడ	బెంగళూరు	15.35
3704	మచిలీపట్నం	సూపర్‌లగ్జరి	మచిలీపట్నం	బెంగళూరు	16.40
5995	అద్దంకి	సూపర్‌లగ్జరి	అద్దంకి	బెంగళూరు	18.00
3723	గుడివాడ	సూపర్‌లగ్జరి	గుడివాడ	బెంగళూరు	17.30
4567	చిలకలూరిపేట	సూపర్‌లగ్జరి	గుంటూరు	బెంగళూరు (కెంపిజి)	18.20
4505	నర్సరావుపేట	సూపర్‌లగ్జరి	నర్సరావుపేట	బెంగళూరు	18.30
3959	గుడివాడ	సూపర్‌లగ్జరి	గుడివాడ	బెంగళూరు	18.30
4365	తెనాలి	ఇంద్ర	తెనాలి	బెంగళూరు	19.00
4118	గుంటూరు 1	సూపర్‌లగ్జరి	గుంటూరు 1	బెంగళూరు (మెజిస్టిక్)	19.15
5848	చీరాల	సూపర్‌లగ్జరి	చీరాల	బెంగళూరు	19.30
4021	నూజివీడు	సూపర్‌లగ్జరి	నూజివీడు	బెంగళూరు	19.45
3872	విజయవాడ	గరుడ	విజయవాడ	బెంగళూరు (ఈసిటి)	
20.15					
5935	ఒంగోలు	గరుడ	ఒంగోలు	బెంగళూరు	20.30
4357	తెనాలి	సూపర్‌లగ్జరి	తెనాలి	బెంగళూరు	20.45
3874	విజయవాడ	గరుడ	విజయవాడ	బెంగళూరు	21.16
4019	నూజివీడు	సూపర్‌లగ్జరి	నూజివీడు	బెంగళూరు	21.15
4109	గుంటూరు 1	గరుడ ప్లస్	గుంటూరు 1	బెంగళూరు	21.40
	కెఎస్‌ఆర్‌టీసీ	ఐరావత్	విజయవాడ	బెంగళూరు	21.50
2635	కాకినాడ	గరుడ	కాకినాడ	బెంగళూరు	22.15
చెన్నైకి...					
3872	విజయవాడ	గరుడ	విజయవాడ	చెన్నై	0.45
3475	విశాఖపట్నం	గరుడ	విశాఖపట్నం	చెన్నై	1.30
48608	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	చెన్నై	09.15
3727	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	చెన్నై	11.15
5032	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	విజయవాడ	చెన్నై	20.20
5989	అద్దంకి	సూపర్‌లగ్జరి	అద్దంకి	చెన్నై	21.00
48605	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	చెన్నై	22.30
4104	గుంటూరు	సూపర్‌లగ్జరి	గుంటూరు	చెన్నై	22.45
4060	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	చెన్నై	23.15
9211	గిద్దలూరు	సూపర్‌లగ్జరి	గిద్దలూరు	చెన్నై	23.35
35115	విజయవాడ	గరుడ	విజయవాడ	చెన్నై	23.45
3473	విశాఖపట్నం	గరుడ	విశాఖపట్నం	చెన్నై	23.55
విశాఖపట్నంకు...					
2925	శ్రీకాకుళం	సూపర్‌లగ్జరి	ఒంగోలు	శ్రీకాకుళం	14.30
9200	కనిగిరి	సూపర్‌లగ్జరి	పామూరు	విశాఖపట్నం	18.30
5021	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	నెల్లూరు	విశాఖపట్నం	19.30
5864	కందుకూరు	సూపర్‌లగ్జరి	కందుకూరు	విశాఖపట్నం	20.15
3474	విశాఖపట్నం	గరుడ	చెన్నై	విశాఖపట్నం	21.00
3482	మధురవాడ	సూపర్‌లగ్జరి	తిరుపతి	విశాఖపట్నం	21.00
5047	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	నెల్లూరు	విశాఖపట్నం	22.00
3476	విశాఖపట్నం	గరుడ	చెన్నై	విశాఖపట్నం	22.45
కడపకు...					
6058	విజయవాడ	ఇంద్ర	విజయవాడ	కడప	0.45
6054	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	1.15
2713	కాకినాడ	సూపర్‌లగ్జరి	కాకినాడ	కడప	1.45
5844	చీరాల	డీలక్స్	చీరాల	బెంగుళూరు	15.00
50015	విజయవాడ	ఇంద్ర	విజయవాడ	కడప	22.30
6056	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	22.45
6060	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	23.30
కర్నూలుకు...					
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	6.00
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	6.45
	కర్నూలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కర్నూలు	7.30
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	14.00
95836	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	20.30
51121	కర్నూలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కర్నూలు	21.00
6400	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	22.00
5854	చీరాల	సూపర్‌లగ్జరి	చీరాల	షాపూర్	16.45

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 34.9° | కనిష్టం : 25.7°



నేడు : బలమైనగాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. రాత్రి ఆహ్లాదకరంగా ఉంటుంది. గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 25 డిగ్రీలు.



రేపు : గాలులు వీయవచ్చు. ఒకటి రెండు చోట్ల జల్లులు పడవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.



మంగళవారం : చలిగాలులు వీయవచ్చు. ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



భావిభారత పౌరులుగా తీర్చిదిద్దండి

- డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని



మాట్లాడుతున్న జిల్లా జడ్జి ప్రియదర్శిని

ఒంగోలు సెంట్రల్:

విద్యార్థులను సక్రమమైన బాటలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని అన్నారు. పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలపై స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఉపాధ్యాయులతో జిల్లా జడ్జి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం విద్యాలయాల్లోనే ఉంటారని, వారిలోని చెడు ప్రవర్తన ఉంటే గమనించి వారి తల్లిదండ్రులకు తెలియజేసి సక్రమమైన మార్గంలో ఉంచేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే ఉందన్నారు. నేటి తరం విద్యార్థులు యువ సెలబ్రిటీలను అనుకరిస్తూ డ్రగ్స్ సంస్కృతికి అలవాటుపడుతున్నారన్నారు. పాఠశాలలో విద్యతో పాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉంచవచ్చన్నారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని గుర్తించి కౌన్సెలింగ్‌కు ఇవ్వడం ద్వారా వారిలో మార్పు తీసుకురావచ్చన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, బాల్యవివాహాలు, పిల్లల అక్రమ రవాణాపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. పారాలీగల్ వలంటీర్ల ద్వారా లీగల్ అంశాలను గ్రామీణ ప్రాంత ప్రజల్లో అవగాహన కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. రాజా వెంకటాద్రి మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఎటువంటి సమాచారం తెలిసినా 9440901058, 08592-280075 నంబర్లకు తెలియజేయాలన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. డీఈఓ విజయభాస్కర్ మాట్లాడుతూ పిల్లల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ లక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇళ్ల పట్టాల సమస్యపై సదస్సు

ఒంగోలు టౌన్: నగరంలో పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక సుందరయ్య భవన్‌లో సదస్సు ఏర్పాటు చేసినట్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ కన్వీనర్ జి. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్ల స్థలాలు, రెండు, మూడవ విడతల ఇందిరమ్మ పథకం కింద ఇచ్చిన పట్టాల గురించి సదస్సులో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. సదస్సులో ఇళ్ల స్థలాల లబ్ధిదారులు పాల్గొనాలని ఆయన కోరారు.

చట్టాలపై అవగాహన కల్పించండి

ఒంగోలు సెంట్రల్ : జాతీయ న్యాయసేవాధికార సంస్థ పథకాల ప్రచారానికి అధికారులు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని అన్నారు. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో జిల్లా అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వయోవృద్ధుల పరిరక్షణ చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, మహిళల అక్రమ రవాణా నిరోధక చట్టం, మానసిక వ్యాధిగ్రస్తులను పరిరక్షించే చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి. రాజా వెంకటాద్రి, అదనపు ఎస్పీ ఏ ఉదయరాణి, ఆర్డీఓ కె. శ్రీనివాసరావు, డీఈఓ బి. విజయభాస్కర్, ఐసీడీఎస్ అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ సూపరింటెండెంట్ జ్ఞాన సుందరం, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

- నవోదయలోని ప్రతి తరగతిలో విద్యార్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించాలి
- కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం



ఒంగోలు టౌన్ : జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీ వినయ్‌చంద్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జవహర్ నవోదయ విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయంలోని ప్రతి తరగతిలో విద్యార్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. విద్యాలయ ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ విద్యాలయంలో వర్షం నీరు, వృథా నీరు బయటకు వెళ్లేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. మినీస్టేడియం నుంచి విద్యాలయం వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ వెంటనే విద్యాలయ ప్రాంగణాన్ని సందర్శించి డ్రెయిన్లు, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు, బడ్జెట్ అంచనాలతో పదిరోజుల్లో నివేదిక అందించాలని మున్సిపల్ ఇంజినీర్, ఏపీఈడబ్ల్యూడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను ఆదేశించారు. వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖాధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మనసు మార్చాలని వినతి

ఒంగోలు టౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనసు మార్చాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అరవై అడుగుల రోడ్డులోని వినాయకుడికి వినతపత్రం సమర్పించారు. మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇంటికో ఉద్యోగం, అప్పటివరకు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని వాగ్దానం చేశారని, అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి ఊసే ఎత్తలేదని విమర్శించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



బీచ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ సత్యఏసుబాబు

కొత్తపట్నం: వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ బి.సత్యఏసుబాబు హెచ్చరించారు. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన కొత్తపట్నం, మడనూరు బీచ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో బీచ్‌లో ఎంత మంది చనిపోయారో తెలుసుకున్నారు. లైఫ్‌జాకెట్లు, స్పీడ్‌బోట్లు, విద్యుత్ లైట్లను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అల్లూరు, కొత్తపట్నం, కె.పల్లెపాలెం గ్రామాల్లో విద్యుత్ తీగలు తగలకుండా అధికారులతో మాట్లాడి పైకి కటుకునేలా చూడాలన్నారు. సాయంత్రం 6 గంటల కల్లా నిమజ్జన కార్యక్రమాన్ని నిలిపివేయాలన్నారు. రాత్రి సమయాల్లో విగ్రహాలు వస్తే మరుసటి రోజు నిమజ్జనం చేయించాలన్నారు. తీరం వెంబడి గస్తీ తిరిగేందుకు రెండు స్పీడ్‌బోట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భక్తులు సముద్రం లోపలికి వెళ్లకుండా మత్స్యకారుల సహకారంతో చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట ఏర్పాటు చేయాలన్నారు. ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు, రెండవ పట్టణ సీఐ దేవప్రభాకర్, ఎస్సై వి.ఆంజనేయులు పాల్గొన్నారు.

బత్తులవారికుంటను వాడుకలోకి తేవాలి

ఒంగోలు అర్బన్ : నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని బత్తులవారికుంటకు మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకురావాలని సీపీఐ నాయకులు అన్నారు. తాగునీటి ఎద్దడిపై 10వ డివిజన్‌లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా నాయకుడు ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ నగరంలో రెండు సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులు ఉన్నా వాటిని పూర్తిగా నింపడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. అందుకే నీటి ఎద్దడి వచ్చిందన్నారు. కొప్పోలు మేజర్ కాలువకు ఆనుకుని ఉన్న బత్తులవారికుంటను బాగుచేయించి నీటితో నింపితే అక్కడి కాలనీలకు నీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి బత్తులవారికుంటను వినియోగంలోకి తేవాలన్నారు.కార్యక్రమంలో సీపీఐ నాయకులు కల్లూరి లక్ష్మయ్య, సిద్ధయ్య, శ్రీను, సుబ్బాయమ్మ, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ఒంగోలు అర్బన్:

జిల్లాలో ఉన్న తాగునీటి సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. జిల్లా ప్రజల త్రాగునీటి అవసరాల దృష్ట్యా ప్రభుత్వం చొరవ చూపి 5 టీఎంసీల సాగర్ జలాలు జిల్లాకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 292 తాగునీటి చెరువులు నీరు లేక ఎండిపోయాయని, పశ్చిమ ప్రాంతంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని చెప్పారు. సుమారు 420 ఆవాస ప్రాంతాల్లో నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఒంగోలు నగరంలో కూడా వారానికి ఒకసారి కూడా తాగు నీరు సరఫరా చేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి తాగునీటి ఇబ్బందులు తొలగించాలని, ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. తాగునీటి ప్రత్యామ్నాయం కింద ట్యాంకర్లతో నీటిని ప్రజలకు అందజేయాలని కోరారు. నీటి సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు వీలైనంత త్వరగా సాగర్ జలాలు తీసుకువస్తామని కలెక్టర్ తెలిపినట్లు ఎంపీ పేర్కొన్నారు.

- ఐదు టీఎంసీల సాగర్ జలాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి
- పక్కాగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి
- ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి



సుబాబుల్, జామాయిల్ రైతులకు న్యాయం చేయాలి

ఒంగోలు అర్బన్: సుబాబుల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి న్యాయం చేయాలని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర రాకుండా, కొనుగోళ్లకు సంబంధించి పోటీలు లేకుండా చేస్తూ రైతులను నష్టాల్లో పడేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 16,700 హెక్టార్లలో సుబాబుల్, 40 వేల హెక్టార్లలో యూకలిప్టస్ సాగు అవుతుందని వివరించారు. 143 జీఓతో సుబాబుల్, జామాయిల్ రైతులకు తీవ్ర ఇబ్బందులు తెస్తుందని, జీఓని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ధర అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయాలని, 199లో మాదిరి రివాల్వింగ్ ఫండ్‌తో పాటు మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కర్ర కొనుగోలుకు మార్కెట్‌లో పోటీ ఉండేలా జారీ చేసిన 493 జీఓని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్‌తో శనివారం ఫోన్‌లో మాట్లాడి జీఓ అమలు చేయాలని కోరినట్లు తెలిపారు. 493 జీఓకు సంబంధించి విధివిదాపాలను రూపొందిస్తున్నామని, రైతులకు న్యాయం చేసేందుకు, మద్దతు ధర కల్పించేలా చేయడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపినట్లు ఎంపీ వై.వి. తెలిపారు.

నేడు ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి రాక

ఒంగోలు అర్బన్: పార్లమెంట్ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి ఆదివారం ఉదయం సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు చేరుకుంటారని ఎంపీ కార్యాలయ వర్గాలు తెలిపారు. అనంతరం అద్దంకి నియోజకవర్గంలో పర్యటిస్తారని తెలిపారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అద్దంకి మండలంలోని సింగరకొండలో ఎంపీ లాడ్స్ రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం అద్దంకి పట్టణంలో జరిగే వైఎస్సార్‌సీపీ నవరత్నాల సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. సాయంత్రం 7 గంటలకు ఒంగోలు నగరంలో జరిగే మదర్ థెరిస్సా 107వ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.

అద్దంకిలో సినీ హీరో సంపూర్ణేష్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న హీరో సంపూర్ణేష్ బాబు

అద్దంకి రూరల్: శ్రీరామ టాకీస్ బజారులోని బులియన్ మర్చంట్స్, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిరిలో సినిమా హీరో సంపూర్ణేష్ బాబు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమిళ సినిమా షూటింగ్‌కి చెన్నై వెళ్తూ మిత్రులను కలిసేందుకు వచ్చినట్లు తెలిపారు. అద్దంకిలో వినాయక చవితి పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తెలుగులో మరో రెండు సినిమాల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంపూర్ణేష్‌బాబును బీజేపీ నాయకుడు బంగారు బాబు, స్వర్ణకార సంఘం పట్టణ సెక్రటరీ పఠాన్ ఫజులుల్లా ఖాన్, బులియన్ మర్చంట్స్ అధ్యక్షుడు ఎం.గోపాలకృష్ణమూర్తి శాలువాతో సత్కరించారు.

కావేరి పుష్కర ప్రాశస్త్యం గ్రంథావిష్కరణ

ఒంగోలు కల్చరల్: సనాతన ధార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వయంపాకుల యలమందల కోటేశ్వర శర్మ రచించిన కావేరి పుష్కర ప్రాశస్త్యం గ్రంథాన్ని శనివారం స్థానిక లాయరుపేట షిరిడీసాయిబాబా మందిరంలో ఆవిష్కరించారు. డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, స్వాతి గ్రానైట్ అధినేత గూడ రామ్మోహన్, ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో–ఆర్డినేటర్ కె కుసుమకుమారి, కూరపాటి ఆంజనేయావధాని, బ్రహ్మజోస్యుల కృష్ణకిషోర్ తదితరులు పాల్గొని కోటేశ్వర శర్మ ఆధ్యాత్మిక సేవలను అభినందించారు. దత్తాత్రేయ మహా సంస్థాన పీఠాధిపతి రామప్రసన్నానంద సరస్వతీస్వామి అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు. పెద్దసంఖ్యలో ఆధ్యాత్మికాభిలాషులు హాజరయ్యారు.

నవోదయ రీజినల్ అథ్లెటిక్స్ ప్రారంభం



క్రీడాజ్యోతితో మేజిస్ట్రేట్ శ్రీధర్, క్రీడాకారులు

మర్రిపాడు (నెల్లూరు): ఇరవై ఎనిమిదో రీజినల్ అథ్లెటిక్స్ పోటీలు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయగిరి కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీధర్ క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. పోటీలకు దక్షిణ భారతదేశంలోని ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని 78 నవోదయ విద్యాలయాలకు చెందిన 471 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు విద్యాలయంలో జరగనున్నాయి. పోటీలకు ఆయా రాష్ట్రాల్లోని ఎనిమిది క్లస్టర్లయిన ఆదిలాబాద్, బళ్లారి, కాసర్గోడ్, కొట్టాయం, మైసూర్, పుదుచ్చేరి, షిమోగా, పశ్చిమ గోదావరి నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులకు 100, 400, 600, 3000 మీటర్ల పరుగు పందెం, ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. ట్రిపుల్ జంప్‌లో పశ్చిమగోదావరికి చెందిన ఎస్.శ్రీను తృతీయ స్థానం సాధించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారుడు నవీన్ కుమార్, మర్రిపాడు ఎస్‌ఐ అబ్దుల్ రజాక్, వైఎస్సార్ జిల్లా నవోదయ ప్రిన్సిపల్ కె సురేశ్ బాబు, కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్పీ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు గిత్తల బలప్రదర్శన పోటీలు

- ప్రత్తిపాడులో రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం
- సత్తాచాటిన ప్రకాశం, గుంటూరు జిల్లాల ఎడ్లు



పోటీల్లో బండలాగుతున్న ఒంగోలు జాతి గిత్తలు

ప్రత్తిపాడు :

పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు అన్నారు. ప్రత్తిపాడులో శుక్రవారం నందమూరి తారక రామారావు మెమోరియల్ రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి గిత్తల బండలాగుడు ప్రదర్శన పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక పెట్రోలు బంకు సమీపంలోని కాకాని వెంకట్రామయ్య క్రీడాప్రాంగణంలో ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీల్లో తొలిరోజు రెండు పళ్ల విభాగంలో గుంటూరు, ప్రకాశం, వైఎస్ఆర్ జిల్లాకు చెందిన 15 జతలు పోటీల్లో పాల్గొన్నాయి. శుక్రవారం పోటీలను ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ప్రారంభించారు.

రెండు పళ్ల విభాగంలో విజేతలు..

శుక్రవారం రెండు పళ్ల విభాగంలో విజేతల వివరాలను కమిటీ సభ్యులు శనివారం ప్రకటించారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి గిత్తలు 3,612.1 అడుగులు లాగి ప్రథమ స్థానంలో, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం గోవింద్‌రెడ్డి గిత్తలు 3,600 అడుగులు లాగి ద్వితీయ స్థానం, అదే గ్రామానికి చెందిన నుసుం బైపురెడ్డి గిత్తలు 3,557.8 అడుగులు లాగి తృతీయ స్థానం, గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన కనగాల అచ్చియ్య జత 3,365 అడుగులు లాగి నాలుగో స్థానం, ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం గంగన్నపాలెం గ్రామానికి చెందిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వరమ్మ జత 3,332.5 అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచాయి. వైఎస్సార్ జిల్లా కడప రూరల్ మండలం అలంకానిపల్లె గ్రామానికి చెందిన రెడ్డిచెర్ల వెంకటరామిరెడ్డి జత 3,300 అడుగులు లాగి ఆరో స్థానం, గుంటూరు జిల్లా నరసరావుపేట అగ్రహారానికి చెందిన చందోలు కోటేశ్వరరావు జత 3,076.8 అడుగులు లాగి ఏడో స్థానం, గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వల్లభరావుపాలేనికి చెందిన కొండబోలు ఫణికుమార్ (ఒకగిత్త), ప్రకాశం జిల్లా పర్చూరు మండలం అడుసుమల్లి గ్రామానికి చెందిన నాయుడు నవరత్నం (ఒక గిత్త)ల జోడి 3,032 అడుగులు లాగి ఎనిమిదో స్థానం దక్కింది. వీరికి కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.

మిరప రైతులకు రూ.15.50 లక్షలు మంజూరు

ఒంగోలు టూటౌన్: గత ఏడాది సెప్టెంబర్ నెలలో గుంటూరు జిల్లా పరిసర ప్రాంతాల్లో కురిసిన అధిక వర్షాలకు మిరప పంట తీవ్రంగా దెబ్బతింది. అదే క్రమంలో ఇంకొల్లులో మన జిల్లాకు చెందిన మిరప పంట కూడా కొంత దెబ్బతింది. దెబ్బతిన్న మిరప రైతులను అప్పట్లోనే గుర్తించి పరిహారం కోసం ప్రభుత్వానికి ఉద్యాన శాఖ నివేదిక పంపింది. దానికి సంబంధించి పంట నష్ట పరిహారం రూ.15.50 లక్షలు మంజూరైనట్లు ఉద్యాన శాఖ ఏడీ యం.హరిప్రసాద్ తెలిపారు. మొత్తం 102 మంది రైతులను గుర్తించినట్లు చెప్పారు. ప్రస్తుతం మంజూరైన పరిహారాన్ని ఆయా రైతుల ఖాతాలకు జమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మన జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలకు దెబ్బతిన్న మిరప రైతులకు రూ.19.50 కోట్లను ప్రభుత్వం రిలీజ్ చేసింది. అధికంగా గుంటూరు జిల్లాలోని నరసరావుపేట, తెనాలి చుట్టుపక్కల గ్రామాల మిరప రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారు. దీంతో ఎక్కువ నష్ట పరిహారం అంటే దాదాపు రూ.13 కోట్లకు పైగా గుంటూరు జిల్లాకే ప్రభుత్వం మంజూరు చేసింది.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌కు చైర్మన్‌ను నియమించాలి

ఒంగోలు కల్చరల్: రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, జిల్లా కార్యదర్శి పొన్నూరు వెంకట శ్రీనివాసులు శనివారం డిమాండ్ చేశారు. పరిషత్ చైర్మన్ లేకపోవడంతో గ్రంథాలయాలు పుస్తకాలు కొనుగోలు చేయలేకపోతున్నాయని ఇది రచయితలకు తీవ్రమైన నిరుత్సాహాన్ని కలుగజేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాజా రామ్మోహనరాయ్ లైబ్రరీ ఫౌండేషన్ నుంచి రావాల్సిన రూ. కోట్ల నిధులు మురిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించాల్సిన సెస్ బకాయిలను కూడా వెంటనే చెల్లించి గ్రంథాలయ సంస్థల మనుగడను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.

28న తెలుగు భాషా దినోత్సవం

ఒంగోలు కల్చరల్: ప్రకాశంజిల్లా ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఇస్లాంపేట 1వ లైనులోని లిటిల్ ఏంజల్స్ స్కూలులో తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు షేక్ మహబూబ్ జాన్ శనివారం తెలిపారు. వ్యావహారిక భాషా యోధుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాషాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వినాయక మండపం వద్ద అపశ్రుతి

- విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు

తాళ్లూరు :

వినాయక విగ్రహం వద్ద అపశ్రుతి చోటుచేసుకుంది. మండపం వద్ద మైక్ ఏర్పాటు చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై విద్యార్థి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన స్థానిక రామాలయం సమీపంలో శుక్రవారం జరిగింది. వివరాలు.. రామాలయం ప్రాంతానికి చెందిన వారంతా తమ ప్రాంతంలో ఎంతో ఉత్సాహంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు



విద్యుత్ ప్రసరణ జరిగిన మైక్‌ను పరిశీలిస్తున్న సీఐ రాఘవేంద్ర

మండపం వద్ద మిద్దెపై మైక్ ఏర్పాటు చేశారు. మైక్‌కు తీగను లాగే క్రమంలో ఆ తీగ హైఓల్టేజీ వైర్‌పై నుంచి వెళ్లింది. ఆ తీగ ద్వారా విద్యుత్ ప్రసరణ జరగటంతో దాసరి సుభాష్ (17) అనే విద్యార్థి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు పులుగు రాజేష్ చేతులు, కాళ్లు కాలిపోయాయి. తీవ్రంగా గాయపడిన రాజేష్‌ను నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. తూర్పుగంగవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దాసరి శ్రీనివాసరావు కుమారుడు సుభాష్. విద్యార్థి మృతితో స్థానికులు విచారం వ్యక్తం చేశారు. దర్శి సీఐ రాఘవేంద్ర సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్‌హెచ్‌ఓ బండి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాణసంచా గోడౌన్ దగ్ధం

రూ.35 లక్షల ఆస్తి నష్టం

పామూరు : అనుమతి లేని బాణసంచా గోడౌన్ దగ్ధమై రూ.35 లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. ఈ ఘటన పట్టణ సరిహద్దు ప్రాంతంలోని నెల్లూరు రోడ్డు 565 జాతీయ రహదారి సమీపంలో శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో జరిగింది. వివరాలు.. గ్రామానికి చెందిన ముప్పసాని కిశోర్ బాణసంచా తయారు చేస్తుంటాడు. తయారు చేసిన బాణసంచాను వినాయక చవతి సందర్భంగా స్థానిక సర్పంచి డీవీ మనోహర్‌కు చెందిన భవనంలో తాత్కాలికంగా నిల్వ ఉంచాడు. గురువారం రాత్రి వరకు బాణసంచా అమ్మకాలు సాగించి గోగౌన్‌కు తాళం వేసి కిశోర్ ఇంటికి వెళ్లిపోయాడు. గోడౌన్‌లో ఉన్న బాణసంచా రాపిడికి గురై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.

పెద్ద శబ్దం చేస్తూ బాణసంచా నిల్వ ఉంచిన భవనంలో మంటలు వ్యాపించారు. షట్టర్లు, కిటికీలతో సహా ఎగిరి దూరంగా పడ్డాయి. సమీపంలోని వారు



బాణాసంచా పేలి దగ్ధమవుతున్న భవనం



మంటలు ఆర్పుతున్న పోలీసులు

పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ మల్లి రాజేష్‌కుమార్, ఏఎస్‌ఐ మీరాసాహెబ్‌లు సంఘటన స్థలానికి చేరుకుని ట్యాంకర్ ద్వారా నీరు తెప్పించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కనిగిరి నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలు పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో సుమారు రూ.10 లక్షల మేర బాణసంచా దగ్ధమైంది. సుమారు రూ.25 లక్షల విలువైన భవనం ధ్వంసమైంది. ప్రమాద ప్రాతం పట్టణానికి దూరంగా ఉండటం.. ప్రమాదం జరిగిన సమయంలో సంఘటన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అనుమతి లేకుండా బాణసంచా దుకాణాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వీఆర్‌ఓ పి.రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ మీరాసాహెబ్ తెలిపారు.

ఆన్‌లైన్ మోసం



పార్సిల్లో వచ్చిన వస్తువులు



బాధితుడు లక్ష్మీనారాయణ

జె.పంగులూరు : మండలంలోని ముప్పవరంలో ఆన్‌లైన్ మోసం శనివారం వెలుగు చూసింది. బాధితుడి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సొంటి లక్ష్మీనారాయణ మొబైల్‌కు ఈ నెల 20వ తేదీన ఫోన్ వచ్చింది. లక్కీ డ్రా ద్వారా రూ.14 వేల విలువైన మొబైల్‌ను రూ.4 వేలకు ఇస్తామన్నది ఆ ఫోన్ సారాంశం. చిరునామా తెలుసుకుని అవతలి వ్యక్తి ఫోన్ పెట్టేశాడు. సరిగ్గా వారానికి శనివారం పోస్టు ద్వారా లక్ష్మీనారాయణకు పార్సిల్ వచ్చిది. ఆయన పోస్టుమన్‌కు రూ.4 వేలు చెలించి బాక్స్ తీసుకున్నాడు. సీల్ ఓపెన్ చేసి చూడగా అందులో బెల్టు, రెండు ఏటీఎం కార్డులు భద్రపర్చుకొనే బాక్సులు వచ్చాయి. బాధితుడు లబోదిబోమంటూ వచ్చిన నంబర్‌కు తిరిగా ఫోను చేయగా కలవలేదు. మోసపోయానని గ్రహించి విలేకరుల వద్దకు వచ్చి గోడువెళ్లబోసుకున్నాడు.

విరిగిన కొండచరియలు

- త్రుటిలో తప్పిన ప్రమాదం
- జాతీయ రహదారిపై ట్రాఫిక్ మళ్లింపు

మేదరమెట్ల : గడిచిన రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి కొండచరియలు నాని విరిగి జాతీయ రహదారిపై పడ్డాయి. ఈ సంఘటన మండలంలోని మేదరమెట్ల ఉత్తర బైపాస్ పైలాన్ సమీపంలో ఫ్లయి ఓవర్ బ్రిడ్జి పక్కన శుక్రవారం జరిగింది. గురువారం నుంచి కురుస్తున్న వర్షానికి గ్రామంలోని 16వ నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న కొండ నానడంతో రాళ్లు రోడ్డుపై పడ్డాయి. అదృష్టవశాత్తు రాళ్లు కింద పడే సమయంలో అటు ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పరిస్థితి తెలుసుకున్న రోడ్డు సేఫ్టీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడిన కొండరాళ్లను తొలగించారు. ట్రాఫిక్‌ను పక్కకు మళ్లించారు. ఈ ప్రదేశంలో ఉన్న కొండ నుంచి ఎప్పుడైనా రాళ్లు పడే అవకాశం ఉందని స్థానికులు పలుసార్లు రెవెన్యూ,



పైలాన్ సమీపంలో విరిగిపడిన కొండచరియలు

పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొండరాళ్లను తొలగించేందుకు అధికారులు రెండు సార్లు ప్రయత్నించగా కొండ హక్కుదారులు అడ్డు తగలడంతో చేసేది లేక ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న కొండ నుంచి జారిపడేందుకు సిద్ధంగా ఉన్న రాళ్లను తొలగించాలని పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు.

చికిత్స పొందుతున్న యువతి మృతి

మార్టూరు : ప్రమాదవశాత్తు శరీరం కాలి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువతి పరిస్థితి విషమించి మృతి చెందింది. వివరాలు.. స్థానిక బలరాం కాలనీ మలుపు వద్ద నివాసం ఉండే పందె నాగలక్ష్మి (21) వారం కిందట ఇంట్లోని వంట గదిలో స్టౌ అంటుకుని ప్రమాదానికి గురైంది. తీవ్రంగా గాయపడిన ఆమెను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నాగలక్ష్మి పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకులో దంపతుల వద్ద బంగారం చోరీ

– రూ.10 వేల నగదు కూడా..

కొమరోలు : బంగారం తాకట్టు పెట్టి నగదు తీసుకునేందుకు బ్యాంకుకు వెళ్లిన దంపతుల వద్ద బంగారంతో పాటు నగదును దొంగలు మాయం చేశారు. ఈ సంఘటన స్థానిక స్టేట్ బ్యాంకులో గురువారం సాయంత్రం జరగగా శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భాధితురాలి కథనం ప్రకారం.. మండలంలోని రాజుపాలేనికి చెందిన షేక్ నసీరున్నిసా తన భర్త బాషాతో కలిసి స్థానిక స్టేట్ బ్యాంకుకు వెళ్లింది. వీరికి నగదు అవసరమై బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం తీసుకునేందుకు గోల్డ్ ఆఫీసర్‌ను కలిసి బంగారాన్ని తూకం వేయించుకున్నారు. వీరి ఖాతా బంగారు తల్లి పథకానికి సంబంధించినది కావడంతో మేనేజర్‌ను సంప్రదించాలని గోల్డ్ ఆఫీసర్ సూచించారు. బాధితురాలి పర్స్‌లో నాలుగు తులాల బరువు ఉన్న రెండు చైన్లు, రూ.10 వేల నగదు, 4 ఏటీఎం కార్డులు, పాన్‌కార్డు ఉంది. పర్సును ప్లాస్టిక్ బ్యాగులో వేసుకుని ఖాతా విషయమై అసిస్టెంట్ మేనేజర్‌ను సంప్రదించింది. ఆయన పక్క కౌంటర్‌కు వెళ్లమని సూచించారు. దంపతులు పక్క కౌంటర్‌కు వెళ్లి వెనుదిరిగేలోపు ఆమె చేతిలో ఉన్న బ్యాగు నుంచి కొన్ని పేపర్లు కిందపడ్డాయి. పరీక్షగా చూడగా బ్యాగు కోసి ఉండటంతో పాటు పర్సు మాయమైంది. వెంటనే బ్యాంకు మేనేజర్ రామాంజనేయులును దంపతులు సంప్రదించారు. మేనేజర్ సీసీ పుటేజీని పరిశీలించగా బాధితురాలి వెనుక వైపు ఇద్దరు మహిళలు, పదేళ్ల బాలిక ఉన్నారు. వారిలో ఒకరు క్యూలైన్‌లో ముందున్న వారిని నెడుతుండగా ఆ సందడిలో మరో మహిళ.. దంపతుల చేతిలోని ప్లాస్టిక్ బ్యాగును బ్లేడ్ సాయంతో కట్ చేసి పర్సు తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఏటీఎం కార్డుల ద్వారా నగదు డ్రా చేసేందుకు అవకాశం లేకుండా వాటిని బ్లాక్ చేయించారు. అనంతరం బాధితురాలు కొమరోలు పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. చోరీ సొత్తు విలువ సుమారు రూ.1.30 లక్షలు ఉంటుందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, బ్యాంకు అధికారులు కలిసి చోరీకి గురైన బంగారం, నగదు ఇప్పించాలని బాధితురాలు వేడుకుంటోంది.

మద్యం దుకాణంలో రూ.1.09 లక్షలు మాయం

పామూరు : పట్టణంలోని నెల్లూరు రోడ్డు అమరావతి వైన్స్‌లో గురువారం అర్ధరాత్రి నగదు చోరీకాగా శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. అమరావతి వైన్స్ నిర్వాహకులు గురువారం రాత్రి 10 గంటలకు దుకాణాన్ని మూసేసి ఇంటికి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో దుకాణం తీసి చూడగా నగదు కనిపించలేదు. దొంగలు దుకాణం పైకప్పు రేకులు తొలగించి లోనికి ప్రవేశించి రూ.1.09 లక్షల నగదు దోచుకెళ్లినట్లు యజమాని పువ్వాడి రామారావు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ మీరాసాహెబ్ తెలిపారు.



my సెల్ఫీ గణేశ..!

ఆకాశంలో విమానంతో ఓ సెల్ఫీ.. లోయల్లో.. నదుల్లో.. రైల్లో.. బస్సుల్లో ఇలా ఎక్కడంటే అక్కడ ఓ సెల్ఫీ..కుదిరితే సింహంతో లేకుంటే కనీసం పెట్ డాగ్‌తో ఓ సెల్ఫీ.. అభిమాన హీరోతో.. లేదంటే హీరోయిన్‌తో.. ఇష్టమైన నేతతో కూడా ఇదే ట్రెండ్..! అందుకే వినాయక చవితికీ ఈ సెల్ఫీ హంగామా వచ్చేసింది. 'సాక్షి' పిలుపు మేరకు 'సెల్ఫీ విత్ గణేశ' శీర్షిక కోసం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ హితమైన గణాధిపతి విగ్రమాలతో తీసుకున్న చిత్రాలు ఇవి.
-సాక్షి, ఒంగోలు



అన్నంబొట్ల వైష్ణవి, లాయరుపేట, ఒంగోలు



కె. శంకర సాయి ప్రసాద్, సీతారామపురం, ఒంగోలు



సీహెచ్.రాకేష్ రెడ్డి, భాగ్యనగర్, అద్దంకి



పి.నసీమా, యర్రగొండపాలెం



గణపతి మాస్క్‌తో ఆకురాతి దుమిని, చీరాల



ఈదుల చిత్రారెడ్డి, రూహికా రెడ్డి, నరవ, గిద్దలూరు మండలం



ఎం.వి.శ్రావ్య ఎం.ఎస్.సృజన, శ్రీనగర్, చీమకుర్తి



యోదిన్‌రెడ్డి, ఒంగోలు



కె.ప్రదీక్, కొప్పోలు రోడ్డు, ఒంగోలు



నందిని, ఒంగోలు



నాగిశెట్టి నాగమణి, వలపర్ల, మార్టూరు మండలం



పొదిలి మహేష్‌బాబు, కేశవస్వామిపేట, ఒంగోలు



కిలారి చిత్ర హాసిని, ఒంగోలు



బి.జయంత్, రామ్‌నగర్, ఒంగోలు

కనిగిరి: మహాలక్ష్మమ్మ చ
మట్టి వినాయకునికి పూ



గిద్దలూరు: పల్లకీలో ఊరేగేం




జై



ఒంగోలు: నెల్లూరు బస్టాం

వినాయక చవితి
సందర్భంగా ఒంగోలు ల
గాంధీ రోడ్డులో పచ్చద
మధ్య అలంకరించిన సా
విగ్రహం

టంగుటూరు: జమ్ములపాలెంలో..



పుల్లల చెరువులో..



పర్చూరు: పడమటి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



చీమకుర్తిలో కొలువుదీరిన బొజ్జ గణపయ్య



...ెట్టు వద్ద
...జలు



...దుకు సిద్ధంగా ఉన్న వినాయకుడు



జిల్లా వ్యాప్తంగా వినాయకచవితి సంబరాలు

గణాధిపతి అయిన వినాయకుడు తల్లి కోసం తండ్రినే ఎదిరించాడు. అందుకే తన ప్రేమతో వరాలు పొందాడు. ఇలా సమస్త గణాలకు అధిపతి అయ్యాడు. అందుకే సర్వ విఘ్నాలు పోవాలంటే ముందుగా ఆయన్ని తలచుకోవడం తప్పనిసరైంది. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా మండపాల్లో గణాధిపతి ప్రతిమలు ఉంచి విశేష పూజలు చేశారు. తొలి రోజు వర్షం పడినప్పటికీ భక్తులు భారీగా తరలివచ్చారు. శనివారం కొన్ని విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు భజనలు.. ప్రత్యేక కార్యక్రమాలను నవరాత్రుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

సాక్షి ఒంగోలు



ఒంగోలు: రాజాపానగల్ రోడ్డులో ముఖద్వారం

మార్కాపురం: పూలసుబ్బయ్య బజార్‌లో..



జై..జై.. వక్రతుండా!



...డ్ సెంటర్ భక్తులు

...ోని
...నం
...్వామి





ఒంగోలు: జక్రయ్య హాస్పిటల్ రోడ్డులో వెదురు బుట్టలు, చాటలు ,విసనకర్రలతో లంబోదరుడు



రాచర్ల: రామన్న కతువ వద్ద నిమజ్జన ఉత్సాహం

సాక్షి సండే క్లాసిఫైడ్స్



DRIVING SCHOOL

■RK కార్ & స్కూటీ డ్రైవింగ్ స్కూల్ ఒంగోలు న్యూమోడల్ పవర్ స్టీరింగ్ కార్లపై మీ ఇంటి వద్దనే డ్రైవింగ్ శిక్షణ. స్త్రీలకు – స్త్రీలచే స్కూటీ డ్రైవింగ్ శిక్షణ ఇవ్వబడును. ✆ 86865 07888 రామకృష్ణ [O-595283]

■మహిళ స్కూటీ డ్రైవింగ్ స్కూల్– ఒంగోలు. ట్రాఫిక్‌లో పూర్తి కాన్ఫిడెన్స్‌తో నడిపే వరకు శిక్షణ ఇవ్వబడును. స్వంతగా డ్రైవ్ చేసుకొనుటకు స్కూటీలు అద్దెకివ్వబడును ✆ 86865 07888 [O-595276]



■డైరెక్ట్:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్–2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]

ఉచిత శిక్షణ

■AP.Govtద్వారాట్యాలీ,DTP,టైలరింగ్ (స్త్రీలకు) నేర్పించి జాబ్‌కల్పించబడును. టైలరింగ్ నేర్పించబడును. నేర్చుకున్న వారికి(స్త్రీలకు) కుట్టుమిషన్ ఫ్రీగా ఇవ్వబడును. ఫ్రీహాస్టల్+ఫ్రీ భోజనంకలదు. K.K. కంప్యూటర్స్, ఒంగోలు ✆ 99081 54462 [O-595286]

దూరవిద్య ద్వారా 10th /ఇంటర్/డిగ్రీ

■డైరెక్ట్,10th/ఇంటర్‌వన్‌సిట్టింగ్ నాగార్జునయూని॥ ద్వారా B.A, B.Com, B.Sc., M.A.(All), M.Sc (All), B.LiSc, M.LiSc, ఎగ్జామ్స్ Dec-2017 లాస్ట్ డేట్ 31–8–17. ప్రకాశం అకాడమి. Opp: మున్సిపల్ ఆఫీసు, ఒంగోలు. ✆ 70936 21555. [O-595444]

TUTION POINT

■Tutions & Home Tutions For 6th to 10th and Inter Maths, Physics, Chemistry. Dharani Tution Centre. R.P Road. Opp. Vedhasri School. OGL. ✆ 97034 13777 [O-603180]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



PACKERS & MOVERS

■Balaji Packers & Movers House hold Articles Pack & Move all over India. Near Bhashyam School, M.M.Road, Ongole ✆ 95536 66786, 90526 66786 [O-603177]

■Sai Packers & Movers, The Shifting Experts... House hold Articles Pack & Move all over India. 60ft Road, S.N.Puram OGL. ✆ 91605 77788, 91603 77788 [O-595442]



PLOT FOR SALE

■చిలకలూరుపేటకి 8 కి.మి మార్టూరుకి 3కి.మి నేషనల్ హైవేకి దగ్గరగా DTCP (Govt)వారి అప్రూవల్ ప్లాటు తక్కువ ధరకు అమ్మబడును వాయిదాల సౌకర్యం కలదు.సంప్ర: 98667386 09 ,9603413908, 99 49911691 [C-860772]

■AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు భూమి పూజ ఆఫర్ క్రింద కేవలం రూ.14,00,000/– మాత్రమే. Cell : 81010 10168, 81010 10169 [G-48]

■చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/ వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-617312]

■గుంటూరుసిటీ,గోరంట్లలోని,అంజలి, కల్పతరువు, లాం,చలపతిభాష్యంస్కూల్,సొసైటి,అగతవరప్పాడు,రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్,ప్రైవేట్‌వెంచర్స్ &జనచైతన్యప్లాట్లుఅ/కొనంప్ర॥ 97052 29529 [G-618132]

■గుంటూరు,కాకాని, నంబూరు, కొప్పురావూరు, గోరంట్ల,నల్లపాడు వెంగళాయిపాలెం, తెనాలి, Hydలో అన్ని వెంచర్లలోని ప్లాట్స్, పొలాలు, స్పాట్‌రిజిస్ట్రేషన్‌తోకొనబడును.A1రియల్‌ఎస్టేట్, Regd188/05. 88858 85544, 98487 33955 [G-597455]

■చీరాల టౌన్, కొత్తపేట, RTC కాలనీ ప్రశాంతి అపార్ట్‌మెంట్‌లో ప్లాటు అమ్మబడును. 89785 11498, 87906 98128 [G-617255]

LAND FOR SALE

■పొలం అమ్మబడును. ప్రకాశం జిల్లా అద్దంకి (మండలం) నుండి శింగరకొండ పోయే రోడ్డు నందు ఆంజనేయస్వామి గుడి(గోపాలపురం)కి దగ్గరలో, చెన్నై–నార్కెట్‌పల్లి హైవే, ప్రముఖ విద్యాలయాల ప్రక్కన, ఇండియన్ పెట్రోల్‌బంక్‌కు దగ్గరలో రోడ్డుకు ఆనుకొని 1.17 సెంట్లు పొలం మరియు ఎదురుగా 1.26 సెంట్లు, 60 సెంట్ల పొలం విడివిడిగా అమ్మబడును. కమర్షియల్ మరియు ఇంటి నిర్మాణానికి, అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్‌కు అనువుగా యున్నది. సంప్ర॥ పసుపులేటి సుబ్బారావు ✆ 9848005889, 8187808384, 9394833394 [G-990]

పొలము అమ్మబడును

■ప్రకాశంజిల్లా, పెద్దారవీడుదగ్గర, 20 ఎకరాలు పొలం – కరెంటు, బోరు, ఫెన్సింగ్ మరియు క్లియర్ టైటిల్‌తో ఉన్నది అమ్మబడును. వివరాలకు సంప్ర॥ ✆ 97048 54047 [O-595422]



BUSINESS OFFER

■శ్రీఅమూల్యమల్టీగ్రెయిన్‌పౌడర్–పౌష్టికాహారంతో మీఆరోగ్యాన్ని,తక్కువపెట్టుబడితోఅధికఆదాయాన్నిసంపాదించుకోవచ్చు. జిల్లాలోని నిరుద్యోగులు M/Fస్వయంగా పరిశీలించుకొని మీ ప్రాంతంలోనే స్వయం ఉపాధి పొందండి ✆ 93473 25700 [O-595278]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040–40021822. [H-618886]

■గణేష్ నాగకుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయుమిషన్‌లు కలవు. ముడి సరుకు మేమేఇస్తాం,తయారు అయినవి మేమే కొంటాం. నల్లచెరువు, 7వలైను, గుంటూరు. ✆95056 88898 [G-597340]

■ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కంపెనీ యొక్క R.O మినరల్ వాటర్ ప్లాంట్స్ రూ.2 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి స్థాపించండి. 3 నెలల తరువాత నుండి లాభాలను అర్జించండి. సంప్రదించండి : 85000 74575. [N-878188]

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి – 91339 44326 & 91339 39826. [R-168]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

కొవ్వొత్తుల తయారి

■అచ్చులు, మైనం అమ్మబడును. తయారైన క్యాండిల్స్ కొనబడును. రోజువారి సంపాదన. సంప్ర॥ శ్రీనివాస క్యాండిల్స్, విన్స్ హాస్పిటల్ ప్రక్కన, బాపట్ల, గుంటూరు జిల్లా. ✆ 79976 69385 [O-595302]

■శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారి కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర॥ ✆ 76609 89825 [O-592896]

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు అధిక ఆదాయం సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కొంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

సొసైటి రిజిస్ట్రేషన్స్

■స్వచ్ఛంద సేవ సంస్థలు, ఎడ్యుకేషనల్ సొసైటి, ట్రస్టు ఫౌండేషన్స్, ఫరమ్స్, 12A, 80G, గ్రాంట్స్ అప్లికేషన్, జనరల్ స్టోర్స్ ఆడిట్స్, మినిట్స్ (minutes) సంప్ర॥✆ 9705355619 [O-595424]

మ్యారేజ్ బ్యూరో



■అరుణోదయ మ్యారేజ్ బ్యూరో: రెడ్డి, కమ్మ, కాపు దేశ, విదేశీ, మిడిల్‌క్లాస్, 1వ,2వ వివాహాలు కూడా కుదర్చబడును. వివరాలకు సంప్ర॥ అంజయ్యరోడ్, ఒంగోలు. ✆ 8500 786 789 [O-595448]

వధువు కావలెను

■శ్రీ సీతారామ మ్యారేజ్ బ్యూరోనకు రజక వధువులు (హిందు) కావలెను. సంప్ర : ✆ 95812 77393, 91337 76789 [B-1000]

TOURS & TRAVELS

■కావేరి పుష్కర యాత్రకు సెప్టెంబర్ 10 నుండి డైలి సర్వీసులు 12 సీటరు, 18సీటరు, 24 సీటరు A/c పుష్ బ్యాక్ సీట్లు గల మిని బస్సులు సప్లయ్ చేయబడును. 94402 40815, 95505 76777 [G-609589]

CELLPHONE MECHANISM



■సెల్‌ఫోన్ మెకానిజంలో అత్యుత్తమ శిక్షణ 2నెలల్లో రోజుకి 2గం॥లు తెలుగులో నేర్పబడును. పూర్తిగా పాడైన సెల్‌ఫోన్స్ కూడా రిపేరు చేయబడును. SBMC, Ong ✆ 9949299482 [O-595445]

PEST CONTROL

■చెదపురుగుల నివారణ 12సం॥ల గ్యారెంటీ అనుభవజ్ఞులచే ఆఫీసులకు, అన్ని బిల్డింగ్‌లకు సర్వీస్ ఇవ్వబడును. సదరన్ పెస్ట్ కంట్రోల్. 9848131213, 9182967422 [G-617316]

ఆపరేషన్ లేకుండా చికిత్స

■మోకాళ్ళు,నడుమునొప్పులకు, ఆస్మా, ఎలర్జీ, ఫైల్స్ బి.పి, షుగరూ, సెక్స్, సుఖరోగాలుకు పంచకర్మ ద్వార శాశ్వత నివారణ కలదు. మనోహర ఆయుర్వేదిక్ హాస్పిటల్, ఒంగోలు. ✆ 94414 41284 [O-595450]



■Aqua Guard వాటర్ ప్యూరిఫయిర్ కంపెనీ నందు ఒంగోలులో పనిచేయుటకు ఆసక్తి గల యువతీ, యువకులు కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు.✆ 9866715926 [O-595285]

■Airtel DTH డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఒంగోలు ఏరియా నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ / బి.టెక్ A: 21 to 28. ✆ 99513 31182, 99516 18000 [O-595301]

■హెర్బల్‌లో పనిచేస్తున్న వారికి, పనిచేసి మానేసిన వారికి & కొత్త వారికి P/F New Life అందించే సదావకాశం న్యూట్రిషన్ అడ్వైజర్ సంప్ర॥ ✆ 70754 01224, 70939 41909 [O-595304]

■ఒంగోలు సిటీ హాస్పిటల్ నందు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు PRO లు కావలెను. వివరాలకు సంప్రదించండి. ✆ 83309 39495 [O-595305]

■నిరుద్యోగ యువతి యువకులకు బ్యాంకింగ్ & ఫైనాన్స్ నందు ట్రైనింగ్ ఇచ్చి, ఉపాధి కల్పించబడును. Q:డిగ్రీ,A:21to28.సంప్ర॥రాజు కాంప్లెక్స్ నెం.16 దిబ్బలరోడ్, ఒంగోలు.✆ 79810 74969 [O-595447]

■ప్రముఖ VR న్యూస్ ఛానల్ నందు పనిచేయుటకు అనుభవంగల స్క్రిప్ట్‌రైటర్స్, కెమెరామెన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్(తెలుగు టైపింగ్ తప్పనిసరి) కావలెను. ✆ 98850 94367 [O-595260]

■మా సంస్థ నందు పనిచేయుటకు ఫుల్‌టైమ్ వర్కర్స్, డ్రైవర్లు, స్టాల్ బాయ్స్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఫ్రీరూమ్ + ఫ్రీభోజనం కలదు. ✆ 93473 25700, 81064 66677 [O-595279]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం, విజయవాడలో వృద్ధులు, మంచాన వున్నవారికి సేవ చేయుటకు సేవాభావం గల ఆడ/మగ వారు కావలెను. మంచి జీతం + భోజనం. ✆ 95420 47788, 96032 03355 [B-560]

■ట్రాక్టర్‌నడుపగలఅనుభవంకలిగినరైతుకుటుంబం నెల్లూరు జిల్లా, కావలి మండలం చిన్నలూరి గ్రామం దూబగుంటలో వ్యవసాయం చేయుటకు కావలెను. వసతి+మంచి జీతం. 9866639387 [G-617261]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597439]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■NMR రిసార్ట్స్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. అ:8thఆపైనా, మంచి జీతం సంప్ర✆8977334757, 9640015088 [G-597440]

■విలేకర్లు కావలెను. రాయలసీమ ప్రతిభ, తెలుగు దినపత్రికకు ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పని చేయుటకు యువతీ / యువకులు కావలెను. బొల్లవరం శివకుమార్ – ఎడిటర్ – 90105 12738. [L-598801]

■గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు యువతీ, యువకులు, గృహిణులు, రిటైర్డ్ అయిన వారు & ఔత్సాహికులు కావలెను. మంచి జీతం. 84979 82372, 80190 74326 [G-617317]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040–66207272 [H-693227]

■Wanted Faculty For Tally & DTP. Provides any Course @ Rs. 999. MOM Computers Institutions, Anjaiah Road, Ongole ✆ 81849 43954 [O-595446]

■Wanted Teachers & Tuitor's For 1st to 10th Class in Ongole. English Fluency Must. Cont. Sumedha Academy Ongole. ✆ 97055 20192 [O-595284]

నిమజ్జన ఊరేగింపుల్లో అప్రమత్తంగా ఉండండి

– పోలీసులకు ఎస్పీ సత్య ఏసుబాబు సూచన

ఒంగోలు క్రైం:

గణేష్ నవరాత్రుల సందర్భంగా విగ్రహాల ఏర్పాటు వద్ద విధిగా జాగ్రత్తలు తీసుకోవాలని, గణేష్ నిమజ్జన ఊరేగింపుల్లో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ బి.సత్య ఏసుబాబు పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందితో ఆయన శనివారం ప్రత్యేకంగా సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రులకు సంబంధించి ప్రత్యేకంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వినాయక చవితి సందర్భంగా తాళ్లూరులో విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెంది మరొకరు గాయపడటంతో .. ఎస్పీ సెట్ కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యాప్తంగా అప్రమత్తం చేశారు. విగ్రహ కమిటీలు పటిష్ట చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. పూజల సమయంలో చేపట్టాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన మెళుకువల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. నిమజ్జనానికి వెళ్లే వాహనాలు పోటీపడి అతివేగంగా వెళ్లడం వంటి వాటిపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. విగ్రహాలు నిమజ్జనం చేసే సముద్ర తీరప్రాంత గ్రామాల్లో స్థానికుల సహకారం తీసుకోవాలన్నారు. నదులు, ఏరులు, చెరువులు, కాలువల్లో విగ్రహాలను నిమజ్జనం చేస్తే ఆయా ప్రాంతాలను గుర్తించి పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

28 లోగా అర్జీలను పరిష్కరించాలి

– కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు టౌన్:

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం అర్జీలను ఈనెల 28 లోగా పరిష్కరించాలని కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఒక ప్రకటనలో ఆదేశించారు. అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టంకు సంబంధించిన అర్జీలపై సీఎం కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినందున ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా పరిషత్, ఎంపీడీఓల పరిధిలో 28, ఆర్అండ్‌బీ ఎస్‌ఈ పరిధిలో 24, జిల్లా విద్యాశాఖ పరిధిలో 22, రెవెన్యూ శాఖ పరిధిలో 12, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ పరిధిలో 12, మున్సిపాలిటీ, ఎక్సైజ్ శాఖల పరిధిలో ఆరుచొప్పున, డీఎంహెచ్‌ఓ శాఖ పరిధిలో ఐదు, ట్రాన్స్‌కో పరిధిలో నాలుగు, దేవాదాయ, పోలీసు, ఐసీడీఎస్ శాఖల పరిధిలో మూడు, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్, నీటిపారుదలశాఖ పరిధిలో రెండు చొప్పున అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మీకోసం, కాల్ సెంటర్లకు చెందిన అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

గుండ్లకమ్మ పర్యాటకానికి రూ.2.60 కోట్లు

- సమగ్రమైన నివేదిక అందించాలి
- కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు టౌన్:

గుండ్లకమ్మ జలాశయ ప్రాంతాన్ని సుందరమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు రూ.2.60 కోట్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ వి.వినయ్‌చంద్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన సమగ్రమైన నివేదిక వెంటనే అందించాలని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా పర్యటక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017–2018 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా పర్యాటక రంగాభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని, వాటిలో రూ.2.60 కోట్లను గుండ్లకమ్మ జలాశయ ప్రాంతాన్ని అందమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కేటాయించినట్లు వివరించారు. అక్కడ రెస్టారెంటుతోపాటు పది కుటీరాలు, ల్యాండ్ స్కేపింగ్, పిల్లల పార్కు, నీటి సదుపాయాలు, విద్యుద్దీపాలు, కంచె, నీటి ఫౌంటెయిన్, బహుళ ప్రయోజనాలు కలిగిన ఫంక్షన్ హాలు, కూర్చునేందుకు బల్లలు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు, చెత్త కుండీలు, మార్గ సూచికలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. వీటి నిర్మాణం కోసం వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. మిగిలిన రూ.40 లక్షలతో సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీర ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఇందుకోసం 20 సెంట్ల స్థలం గుర్తించడం జరిగిందన్నారు.

రూ.2 కోట్లతో 4 పనులు.. జిల్లా పర్యాటక అధికారి వెల్లడి

2015–2016 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో పర్యాటక అభివృద్ధి కోసం రూ.2 కోట్లతో నాలుగు పనులు చేపట్టినట్లు జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం కలెక్టర్‌కు వివరించారు. అందులో కోటి రూపాయలతో కొత్తపట్నం సముద్ర తీరం వద్ద పర్యాటక అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. అలాగే సీఎస్‌పురం మండలం భైరవకోనలో పర్యాటకుల సౌకర్యాల కల్పన కోసం రూ.40 లక్షలతో పనులు పూర్తి చేశారన్నారు. త్రిపురాంతకంలోని బాలత్రిపుర మందిర ఆలయ ప్రాంగణంలో పర్యాటకుల సౌకర్యాల కోసం రూ.45 లక్షలతో చేపట్టిన పనులు 40 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. పొన్నలూరు మండలం చెన్నుపాడులోని సంగమేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో రూ.15 లక్షలతో డార్మిటరీ గదుల నిర్మాణాలు పూర్తిచేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు కోటి రూపాయలు చెల్లించారని, పూర్తయిన వరకు బిల్లులు కొంత మేర పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కలెక్టర్ వినయ్‌చంద్ స్పందిస్తూ కొత్తపట్నం సముద్ర తీరంలో నిర్మించిన కట్టడాలు, సౌకర్యాలు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ వారంలోపు చెల్లించాలన్నారు.



జిల్లా పర్యాటక మండలి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

కొత్తపట్నం సముద్ర తీరంలో గతంలో మంజూరైన పిల్లల పార్కు మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. 2015–2016 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భైరవకోన పర్యాటక ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కందుకూరు ఆర్‌డీఓ, జిల్లా పర్యాటక అధికారి, డీఆర్‌డీఏ పీడీ, స్టెప్ సీఈఓ, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ వారంలోపు సంయుక్తంగా సందర్శించి నివేదిక అందించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ మురళి, డ్వామా పీడీ పోలప్ప, స్టెప్ సీఈఓ రవి, మత్స్యశాఖ జేడీ బలరాం, ఈఈ ప్రసాద్, సబ్ డీఎఫ్‌ఓ నాగభూషణం, కలెక్టరేట్ డీ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం–శ్రీకాకుళం మ్యాచ్ డ్రా

- సెమీ ఫైనల్ బెర్తులో ప్రకాశంకు చోటు దక్కేనా
- అగ్ర స్థానంలో అనంతపురం, ఆఖరి స్థానంలో ప్రకాశం

ఒంగోలు:

స్థానిక సీఎస్‌ఆర్ శర్మ కాలేజి గ్రౌండ్‌లో జరుగుతున్న విజయనగరం, శ్రీకాకుళం జట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. మూడో రోజైన శుక్రవారం ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో మ్యాచ్ నిర్వహించేందుకు వీలులేకుండా పోయింది. రెండు రోజులపాటు మ్యాచ్ జరిగినా కనీసం తొలి ఇన్నింగ్స్ కూడా ముగియకపోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో లీడ్ ఎవరు అనేది నిర్ధారించడం కష్టతరమైంది. దీంతో ఏసీఏ ఆదేశాల మేరకు నాలుగో రోజైన శనివారం శ్రీకాకుళం జట్టు తొలి ఇన్నింగ్స్ ముగిసే వరకు మ్యాచ్ నిర్వహించి అనంతరం ఆటను నిలిపేశారు.

డ్రా ఇలా:

నాలుగో రోజు మ్యాచ్‌లో విజయనగరం జట్టు 6 వికెట్ల నష్టానికి 87 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో ఆట కొనసాగించింది. అమిత్ 17, ఎం.సూర్యకిరణ్ 30, కె.సాయికుమార్ 15, ఎస్‌డీఎన్‌వీ ప్రసాద్ 12 పరుగులు మాత్రమే చేశారు. విజయనగరం బౌలర్లు యశ్వంత్ 31 పరుగులకు నాలుగు వికెట్లు, వాసు 18 పరుగులకు మూడు వికెట్లు, టి.దీపూభార్గవ్ 34 పరుగులకు రెండు వికెట్లు తీయడంతో శ్రీకాకుళం జట్టు ఆకాంక్షకు బ్రేక్ పడింది. దీంతో రెండు జట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో విజయనగరం జట్టు 196 పరుగులు చేయడంతో లీడ్ సాధించి మూడు పాయింట్లు వచ్చాయి. శ్రీకాకుళం జట్టుకు ఒక పాయింట్ దక్కింది.

సెమీఫైనల్ బెర్తు ప్రకాశంకు దక్కేనా?

ప్రస్తుతం జరుగుతున్న అండర్–16 క్రికెట్ పోటీల్లో మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, ప్రకాశం, కడప, కర్నూలు, అనంతపురం జట్ల మధ్య ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రతి జట్టు తన ప్రత్యర్థి జట్లైన ఆరుజట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు అన్ని జట్ల మధ్య ఐదు మ్యాచ్‌లు ముగిశాయి. ప్రస్తుతం అనంతపురం జట్టు 22 పాయింట్లతో పూల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో కడప జట్టు 18 పాయింట్లతో రాణిస్తోంది. ఇక విజయనగరం కూడా 18 పాయింట్లు దక్కించుకోగా ప్రకాశం జట్టు 17 పాయింట్లు కైవసం చేసుకుంది. సెమీఫైనల్ బెర్తుకు కేవలం రెండు జట్లను మాత్రమే ఎంపిక చేస్తారు. దాని ప్రకారం ఈ నాలుగు జట్ల మధ్యే సెమీ ఫైనల్ బెర్తును అందుకునేది ఎవరనేది స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు, గుంటూరు, శ్రీకాకుళం జట్లకు ఇంకా ఒక మ్యాచ్ ఆడాల్సి ఉన్నా అవి సెమీఫైనల్‌కు చేరుకునే అవకాశాలు లేవు. అనంతపురం జట్టు కర్నూలు జట్టుతో ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు స్థానిక శర్మా కాలేజీ గ్రౌండులో ఆడుతుంది. కడప జట్టు, విజయనగరం జట్టుతో గుంటూరు జిల్లా పేరేచర్లలోను, ప్రకాశం–గుంటూరు జట్ల మధ్య మ్యాచ్ గుంటూరు జిల్లా నరసరావుపేటలోను ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు జరుగుతాయి. దీని ప్రకారం అనంతపురం జట్టు ఒంగోలులో కర్నూలుతో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించే అవకాశాలే మెండుగా ఉన్నాయి. అనంతపురం జట్టు గెలిస్తే 6 లేదా 7 పాయింట్లు కైవసం చేసుకుంటుంది. ఒక వేళ డ్రా అయి తొలి ఇన్నింగ్స్‌లీడ్ వస్తే మూడు పాయింట్లు, తొలి ఇన్నింగ్స్‌లో లీడ్ సాధించలేకపోతే ఒక పాయింటు వస్తాయి. ఓటమి చెందితే మాత్రం 22 పాయింట్ల వద్దే ఉంటుంది. ఇక కడప –విజయనగరం జట్లు రెండు సమాన పాయింట్లతో పోరాటం చేస్తున్నాయి. వీటిలో ఏది గెలిస్తే అది 24 పాయింట్లతో సెమీఫైనల్ బెర్తును ఖరారు చేసుకోవడం ఖాయం. అలా కాకుండా రెండు జట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిస్తే మాత్రం పాయింట్లు 21కి మించే అవకాశం లేదు. ప్రకాశం జట్టు గుంటూరు జట్టుతో తలపడాలి. ఈ నేపథ్యంలో తొలి ఇన్నింగ్స్‌తోనే గుంటూరు జట్టుపై విజయం సాదించాలని ప్లాన్‌చేస్తుంది. అదే జరిగితే ప్రకాశం జట్టు 7 పాయింట్లు కైవసం చేసుకొని 24 పాయింట్లతో రెండో స్థానం వచ్చే అవకాశం ఉంది. మరి...ఇన్ని లెక్కల నేపథ్యంలో ప్రకాశం జట్టు సెమీఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంటుందా..చేసుకోదా అనేది ప్రస్తుతం ఉత్కంఠగా మారింది.

గ్రామాల్లో రాష్ట్ర స్థాయి క్రీడలు అభినందనీయం

- రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల ప్రారంభ సభలో ఎమ్మెల్యే సురేష్

నాగులుప్పలపాడు:

గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని సంతనూతలపాడు ఎమ్మెల్యే డా.ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని ఉప్పుగుండూరులో టెన్నిస్ వాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం లీలావతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 4వ రాష్ట్ర స్థాయి బాలుర, బాలికల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు ఉండి మైదానాలు అందుబాటులో ఉండే పట్టణాల కంటే గ్రామాల్లో ఉన్న వనరులతోనే గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనడం సంతోషించదగ్గ విషయమన్నారు. అసోసియేషన్‌కు ఈ క్రీడలు నిర్వహించుకోవడానికి సహకారం అందించిన లీలావతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ట్రస్ట్ తెలంగాణతో పాటు మన రాష్ట్రంలోనూ ఇలాంటి ప్రోత్సాహక క్రీడలను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పేద పిల్లలకు ఉచితంగా ఉన్నత విద్యకు సహకరించడంతో పాటు మన ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి ట్రస్ట్ చేస్తున్న కృషి మరువలేనిదని, భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ఇదే ట్రస్ట్ ద్వారా జరగాలని కోరుతున్నానన్నారు. అనంతరం పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అత్తంటి లీలావతి, ఎషయ్య కుమార్, వైఎస్సార్ సీపీ రైతు విభాగం అధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, మండలాధ్యక్షుడు దివి పున్నారావు, ఏపీ టెన్నిస్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, గురుమూర్తి, మద్దిసాని నాగేశ్వరరావు, ఇమ్మిశెట్టి బాలకృష్ణ, తెలగతోటి శ్యామ్యూల్, జాన్సన్, నల్లూరి శ్రీనివాసరావు, పాలపర్తి సుభాస్కరరావు ఉన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేష్



ఆట ఆడుతున్న నెల్లూరు, ప్రకాశం జిల్లా క్రీడాకారులు

అండర్ 14 జిల్లా ప్రాబబుల్ జట్టు ఎంపిక


ఒంగోలు:

అండర్ 14 జిల్లా క్రికెట్ ప్రాబబుల్స్ జాబితాను ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చింతపల్లి ప్రతాప్‌కుమార్ శనివారం మీడియాకు విడుదల చేశారు. ప్రాబబుల్స్ సభ్యులకు ప్రాక్టీసు మ్యాచ్‌లను నిర్వహిస్తామని, వాటిలో ప్రతిభ కనబరిచిన వారిని తుది జట్టుగా ఎంపిక చేస్తామన్నారు. ప్రాక్టీసు మ్యాచ్‌ల వివరాలను ప్రాబబుల్స్ సభ్యులకు త్వరలోనే ఫోన్ ద్వారా తెలియజేస్తామని, వచ్చే నెలలో అంతర్ జిల్లాల అండర్ 14 క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

ప్రాబబుల్స్‌కు ఎంపికైన వారి జాబితా ఇదే:

ఎ.కిరణ్, జి.సుమిత్(ఒంగోలు), ఎం.అభినవ్(చీరాల), వి.వైదేష్(ఒంగోలు), టి.విఘ్నేష్(పర్చూరు), ఎన్.అఖిల్, జి.పార్థు, ఎస్.హర్మీందర్(ఒంగోలు), బి.రాజవంశీ, షేక్ హంజా(బి.పేట), పి.సాహితీకిరన్(ఉప్పుగుండూరు), జె.విష్ణు దత్త(ఒంగోలు), టి.సాయివిష్ణు(కాకర్ల), కె.సాత్విక్(ఒంగోలు), ఎన్.సూర్యకార్తికేయన్(చీరాల), ఎన్‌వి పవన్‌కుమార్, బి.నిర్మల్‌కుమార్(ఒంగోలు), టి.బద్రీనాథ్(కాకర్ల), టివిఎన్‌ఎస్ కౌషిక్(ఒంగోలు), ఎం.ప్రహర్‌నేష్(బి.పేట), షేక్ భాషా(పర్చూరు), కె.వెంకట నాగ రవి(కనిగిరి), షేక్ మొహమ్మద్ కైఫ్(బి.పేట), షేక్ రబ్బాని(పర్చూరు), కె.విఘ్నేష్(ఒంగోలు), బి.ఏడుకొండలు(హెచ్ఎం పాడు), డి.జ్ఞానేశ్వర్(ఉళ్లపాలెం), సిహెచ్.అరుణ్‌ఆదిత్య, ఎండి ముఫీజ్ (ఒంగోలు).


జయరాం థియేటర్ వద్ద కొలువుదీరిన భారీ వినాయకుడు


ఈమనిపాలెంలో..


దక్షిణంబజారులో ..


మారుతీనగర్‌లో..


కొత్తపట్నంలో..


బదిరుల ఆశ్రమపాఠశాల ఎదుట..


గాంధీరోడ్డులో..



కర్నూలురోడ్డులో..


మంగమూరురోడ్డులో.

మహా గణపతి.. మనసా స్మరామి..

ఆది దేవుడు వినాయకుడు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చాడు. వినాయకచవితిని పురస్కరించుకుని నగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

- ఒంగోలు కల్చరల్


సాయిసాధ అపార్టుమెంటులో ..


పోలీస్ క్వార్టర్స్‌లో..


గొడుగుపాలెంలో..



బియ్యంతో వినాయకుడు..

మెడికో మృతికి సంతాపం

ఒంగోలు సెంట్రల్ : ఎంబీబీఎస్ రెండో సంవత్సరం విద్యార్థి గుగులోత్ మనోకృష్ణ తన స్వగ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో రిమ్స్‌లో శనివారం సంతాప సభ నిర్వహించారు. డైరెక్టర్ డాక్టర్ వల్లీశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు క్షణికావేశంలో ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. నాన్న నన్ను క్షమించండి.. నేను చదవలేకపోతున్నా.. మీరు కోరుకున్నట్లు డాక్టర్‌ని కాలేనేమో..అని సుసైడ్ నోట్ రాసి కృష్ణ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసి కలచి వేసిందన్నారు. వినాయక చవితి సులవులకు తన సొంత గ్రామం మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామానికి వెళ్లి కృష్ణ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆమె విచారం వ్యక్తం చేశారు. మృతుడి తండ్రి నామ ప్రభుత్వ ఉపాధ్యాయుడు. తల్లి శోభ ఎంపీటీసీ సభ్యురాలు. ఆ దంతపలులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లిలోని కామినేని వైద్యశాలలో ఎంబీబీఎస్ ఫైనలియర్ చదువుతున్నాడు. కృష్ణ చదువులో మంచిగానే రాణిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. మొదటి సంవత్సరం 75 శాతం మార్కులతో 9వ ర్యాంకు సాధించాడని ఆమె గుర్తు చేశారు. సహచర విద్యార్థులు, ప్రొఫెసర్లు కృష్ణకు ఘన నివాళులర్పించారు.

నవోదయ సమితులు పరిపూర్ణ విద్యాకేంద్రాలు

రీజనల్ బ్యాడ్మింటన్ మీట్‌లో డీఈవో విజయభాస్కర్

ఒంగోలు : నవోదయ సమితులు పరిపూర్ణ విద్యా కేంద్రాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆవరణలో ఏర్పాటు చేసిన రీజనల్ షటిల్ బ్మాడ్యింటన్ మీట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయ విద్యా సమితులు కేవలం విద్యకే కాకుండా క్రీడల్లోనూ విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తూ పరిపూర్ణ విద్యా కేంద్రాలుగా కొనసాగుతున్నాయని, అందుకు పాఠశాలలోని వివిధ కమిటీలు పోషిస్తున్న పాత్రే కీలకమని చెప్పారు. ప్రస్తుతం కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గంధం బాలచంద్రుడు కూడా నవోదయ విద్యాలయ సమితి విద్యార్థేనని, అలాంటి విద్యార్థులు చాలామంది ఉన్నారని గుర్తు చేశారు. జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి ఆర్‌కే యతిరాజ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉన్నత స్థానానికి చేరుకోవాలనుకున్న వారు మరింత కఠిన శిక్షణ తీసుకోవాలని, అందుకు కొన్ని మెళకువలు వివరించారు. జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ టి.జయశ్రీ మాట్లాడుతూ పోటీలకు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, పుదుచ్చేరి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన జవహర్ నవోదయ బాలికలు 96 మంది, బాలురు 96 మంది వచ్చారని చెప్పారు. పోటీల్లో పాల్గొనే వారికి వసతి, భోజన సౌకర్యాలతో పాటు వారిని ఆహ్లాదంగా ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఫిజికల్ డైరెక్టర్ నాయుడు మాట్లాడుతూ రీజనల్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన వారిని నేషనల్ మీట్‌కు ఎంపిక చేస్తారని, అక్కడ కూడా ప్రతిభ కనబరిచిన వారిని ఆలిండియా టీమ్‌కు ఎంపిక చేస్తారని వివరించారు. క్రీడాకారిణులు హాజరైనట్లు తెలిపారు. తొలుత క్రీడాకారుల నుంచి జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ సమితి ప్రిన్సిపాల్ బొంతా శేఖర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ స్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.శీనయ్య, రోటరీ క్లబ్ ఒంగోలు అధ్యక్షుడు జి.రాజేంద్ర రావు , జవహర్ నవోదయ ఒంగోలు వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులు, కృష్ణా జిల్లా నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కేవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మ్యాచ్‌లు ఉత్కంఠగా ప్రారంభమయ్యాయి.


జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి విజయభాస్కర్

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతివనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) నరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ.	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్సీ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
   1) World Tuberculosis Day
   2) World Rabies Day
   3) World Heart Day
   4) World Kidney Day
   5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
   1) Paris 2) Vienna 3) Rome
   4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
   1) Christiana Figueres
   2) Patricia Espinosa
   3) Federica Mogherini
   4) Sylvie Goulard
   5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
   1) Seoul 2) Beijing
   3) Shanghai 4) Hongkong
   5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
   1) Justice Anna Chandy
   2) Justice Leila Seth
   3) Justice Fathima Beevi
   4) Justice Sujata Manohar
   5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
   1) Hong Kong
   2) Switzerland 3) Singapore
   4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
   1) Zurich, Switzerland
   2) Frankfurt, Germany
   3) Marseille, France
   4) Nairobi, Kenya
   5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:
7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.



అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, √2, 5–√3, 3√2, √2+√3 మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



ఈదర..ఆవేదన

ఒంగోలు :

ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ పదవికి ఈదర మోహన్‌బాబు రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా ప్రతిని అటు సహకార శాఖామంత్రి ఆదినారాయణరెడ్డికి, ఇటు స్థానిక మంత్రి శిద్దా రాఘవరావుకు పంపించారు. కేవలం సహకార వ్యవస్థ మనుగడను కాపాడాల్సిన సహకార శాఖ రిజిస్ట్రార్ చివరకు పీడీసీసీ బ్యాంకుపై పిటీషన్లు పెట్టాలంటూ పలువురిని ప్రేరేపించడం, చివరకు వాటిపై విచారణకు ఆదేశించడం పరిపాటిగా మారిందని, ఈ నేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు తన పత్రంలో పేర్కొన్నారు.

ఈదర మోహన్‌బాబు పేర్కొంటున్న కారణాలు ఇవీ :

గత రెండేళ్లుగా కరువు కోరల్లో చిక్కుకున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్రంలోనే ప్రథమంగా కర్షక రుణ వికాస పథకాన్ని ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచాం. నేను బాధ్యతలు చేపట్టే నాటికి పాతిక కోట్ల నష్టాల్లో ఉన్న బ్యాంకును 2016-17 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.86 లక్షల్లోకి తీసుకువచ్చాం. 2013లో రూ.800 కోట్ల టోర్నవర్ ఉండగా ప్రస్తుతం బ్యాంక్ టర్నోవర్ రూ.1700 కోట్లకు చేరింది. 173 సహకార సంఘాలను నష్టాల ఊబి నుంచి బయటకు తెచ్చి ఆర్థికంగా పరిపుష్టి అయ్యే విధంగా కృషి చేశాం. ఇంత చేస్తున్నా ఏదో ఒక విధంగా తమపై కక్ష సాధించాలనే ఉద్దేశంతో సహకార శాఖ రిజిస్ట్రార్ జ.మురళి చేస్తున్న ప్రేరేపిత చర్యలు దారుణంగా ఉన్నాయని పేర్కొంటూ రాజీనామాకు 9 కారణాలను పేర్కొన్నారు.


ది ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్
ఒంగోలు - 523 001, ప్రకాశం జిల్లా
26-8-2017

రాష్ట్ర సహకార మంత్రికి పంపిన లేఖ..

- వ్యవస్థకు ఏమాత్రం సంబంధంలేని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పేరుతో సహకార సంఘాల కమిషనర్, గుంటూరు వారికి తప్పుడు అభియోగాలతో పిటీషన్ వేయగా, దానిపై అక్రమంగా విచారణకు ఆదేశించారు
- ఉద్యోగ నియామకాలు పూర్తయి రెండేళ్లు ముగిసిన తరువాత దానిపై విచారణ కోరడం
- మాజీ వైస్ చైర్మన్ మస్తానయ్య పాలకవర్గ తీర్మానాలకు హాజరవుతూ, పాలకవర్గ తీర్మానాలను ఆమోదిస్తూనే రెండో వైపు కుట్రపూరితంగా స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు అభియోగాలతో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారని, దానిపై అప్పట్లోనే విచారణ పూర్తిచేసి నివేదిక ఇచ్చినప్పటికి తాజాగా మరోమారు విచారణకు రిజిస్ట్రార్ ఆదేశాలు జారీచేశారు.
- సాక్షాత్తు సహకార శాఖ కమిషనర్ ఆయన నిర్వహించిన అధికారిక సమావేశంలోనే అప్పట్లో పీడీసీసీ బ్యాంకు ఓఎస్‌డీగా ఉన్న సీతారామయ్యను పీడీసీసీ బ్యాంకుపై కనీసం రెండు పిటీషన్లు అయినా పంపాలని ఆదేశించారు. సీతారామయ్యే స్వయంగా ఈ విషయాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జరిగిన సమావేశంలో ధ్రువీకరించారు.
- త్రిపురాంతకం వచ్చిన సహకార సంఘాల రిజిస్ట్రార్ జె.మురళి స్వయంగా వీరభద్రాపురం పీఏసీఎస్ అధ్యక్షులు అద్దంకి శ్రీరాములుని తన వాహనంలో ఎక్కించుకొని శ్రీశైలం తీసుకువెళ్లి బ్యాంకు మీద, చైర్మన్ మీద పిటీషన్లు పెట్టాలని కోరారు. ఈ విషయాన్ని సహకార సంఘాల అధ్యక్షులు కూడా ధ్రువీకరించారు.
- డీసీఎంఎస్ మీద జరుగుతున్న సెక్షన్ 51 విచారణలో దుర్వినియోగమైన నిధులు మొత్తం డీసీఎంఎస్ అధ్యక్షులు తిరిగి చెల్లించినప్పటికీ విచారణతో సంబంధంలేని బ్యాంకు ఉద్యోగులు స్టాఫ్ అసిస్టెంట్ మొదలు సీఈవో వరకు ఫోన్ల ద్వారా, సమన్లు పంపుట ద్వారా వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు
- బ్యాంకు మీద వచ్చిన సుడోనమస్ పిటీషన్లపై కమిషనర్ జె.మురళి ఎన్‌సిడిసి అదనపు రిజిస్ట్రార్ తేజోవతిని విచారణకు ఆదేశించారు.
- ఇద్దరు సహకార శాఖ అధికారులు సహకార శాఖ కమిషనర్ అండ చూసుకొని తమ మాటలు వినని అధికారులు, బ్యాంకు ఉద్యోగులపై వేధింపులకు పాల్పడుతున్నారు.
- ఇద్దరు సహకార శాఖ ఉద్యోగులతోపాటు బ్యాంకు నుంచి సస్పెన్షన్, డిస్మిస్ అయిన మరో ముగ్గురు ఉద్యోగులు కలిసి పెట్టిన అనానమస్, సుడోనమస్ పిటీషన్లపై ఆఘమేఘాల మీద విచారణకు ఆదేశించడం, వారిపై సహకార శాఖలోని 150 మంది సంఘాల అధ్యక్షులు స్వయంగా హాజరై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం దారుణం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన మధ్యతరగతి, సన్న, చిన్నకారు రైతాంగ ఆర్థిక అవసరాలు తీరుస్తున్న సంస్థమీద, దాని పాలకవర్గాన్ని వేధింపులకు గురిచేస్తూ అరాచకాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని సంస్థ మనుగడను కాపాడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో సహకార శాఖలోని ఇద్దరు ఉద్యోగుల సహకారంతో జిల్లా సహకార కేంద్రబ్యాంకు వ్యవస్థపై సహకార సంఘాల కమిషనర్ చేస్తున్న పైశాచిక దాడికి ఆవేదనతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈదర పేర్కొన్నారు.

తాజాగా మేము ఎటువంటి విచారణలు వేయలేదు:

మేము తాజాగా ప్రకాశం జిల్లా సహకార కేంద్రబ్యాంకుపై ఎటువంటి విచారణకు ఆదేశించలేదు. నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ అదనపు రిజిస్ట్రార్ తేజోవతి విచారణతో మాకు ఎటువంటి సంబంధం లేదు. అది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థ. అది మాపరిధిలో ఉండదు. వారికి ఐసీడీపీకి సంబంధించిన ఓ అంశంపై ఫిర్యాదు వెళ్లడంతో ఆమె విచారణకు వెళ్లారు. దానిపై ఏమి విచారణ చేశారు అనేది నాకేం సంబంధం. డీసీఎంఎస్‌కు సంబంధించి మాత్రం ఇంక్వయిరీకి ఆదేశించాం. అందులో కనిగిరిలో ఒక ఆస్తికి సంబంధించి వేలం జరిగింది. దానికి సంబంధించి సెక్షన్ 51 ప్రకారం సివిల్ కోర్టులో సాక్షులను ఎలా అయితే విచారిస్తారో అదే మాదిరిగా విచారణ ఉంటుంది. డీసీఎంఎస్ సినిమా కేసుకు సంబంధించిన విచారణధికారి అందులో భాగంగా ఇద్దరికి సమన్లు ఇచ్చి వారి సాక్ష్యాలను నమోదు చేసుకున్నారు. ఇటీవల అనంతపురం డీసీసీబీపై తప్ప తాము ఇంకెవరిపైన ఏపీ కో ఆపరేటివ్ సొసైటీస్ యాక్టు 1964 ప్రకారం తాము ఇంక్వయిరీకి ఆదేశించలేదు.

– సహకార శాఖ రిజిస్ట్రార్ జె.మురళి

కేక్స్ అండ్ కుకీస్ తయారీలో శిక్షణ



- సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి మూడు రోజుల పాటు
- నేటి నుంచే రిజిస్ట్రేషన్

ఒంగోలు : సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ బ్యాంకుపై ఉన్న శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ టూరిజం ఆవరణలో కేక్స్ అండ్ కుకీస్ తయారీలో మూడురోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణ మధ్యాహ్నం 2 గంటలకు ముగుస్తుంది. దీనిని వినియోగించదలచినవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవాలి. ఇందుకుగానూ ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాలి. ప్రతి రోజూ 7 వెరైటీల చొప్పున మూడు రోజుల్లో 21 వెరైటీల గురించి శిక్షణ ఉంటుంది. పూర్తి వివరాలకు 96663 72301 నంబర్‌ను సంప్రదించాలి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందిస్తారు.

సాక్షి మైత్రి మహిళ

కుంగ్‌ఫూ-ఉషూ పోటీల్లో బంగారు పతకాలు


విజేతలను అభినందిస్తున్న రామ్మూర్తి

సింగరాయకొండ : జాతీయస్థాయి కుంగ్‌ఫూ-ఉషూ పోటీల్లో సింగరాయకొండకు చెందిన ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్‌లో ఈ నెల 22వ తేదీ జరిగిన ఈ పోటీల్లో 80 కేజీల విభాగంలో కె.బ్రహ్మశ్రీ, 65 కేజీల విభాగంలో కె.వంశీ బంగారు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బంగారు పతకాలు సాధించిన సింగరాయకొండ విద్యార్థులను నేషనల్ కోచ్ రామ్మూర్తి అభినందించారు.

ప్రకాశం | ఆదివారం |
ఆగస్టు | 27 | 2017
సాక్షి



my సెల్ఫీ గణేశ..!

ఆకాశంలో విమానంతో ఓ సెల్ఫీ.. లోయల్లో.. నదుల్లో.. రైల్లో.. బస్సుల్లో ఇలా ఎక్కడంటే అక్కడ ఓ సెల్ఫీ..కుదిరితే సింహంతో లేకుంటే కనీసం పెట్ డాగ్‌తో ఓ సెల్ఫీ.. అభిమాన హీరోతో.. లేదంటే హీరోయిన్‌తో.. ఇష్టమైన నేతతో కూడా ఇదే ట్రెండ్..! అందుకే వినాయక చవితికీ ఈ సెల్ఫీ హంగామా వచ్చేసింది. 'సాక్షి' పిలుపు మేరకు 'సెల్ఫీ విత్ గణేశ' శీర్షిక కోసం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ హితమైన గణాధిపతి విగ్రమాలతో తీసుకున్న చిత్రాలు ఇవి.

-సాక్షి, ఒంగోలు


అన్నంబొట్ల వైష్ణవి, లాయరుపేట, ఒంగోలు


కె. శంకర సాయి ప్రసాద్, సీతారామపురం, ఒంగోలు


సీహెచ్.రాకేష్ రెడ్డి, భాగ్యనగర్, అద్దంకి


పి.నసీమా, యర్రగొండపాలెం


గణపతి మాస్క్‌తో ఆకురాతి దుమిని, చీరాల


ఈదుల చిత్రారెడ్డి, రూహికా రెడ్డి, నరవ, గిద్దలూరు మండలం


ఎం.వి.శ్రావ్య ఎం.ఎస్.సృజన, శ్రీనగర్, చీమకుర్తి


యోదిన్‌రెడ్డి, ఒంగోలు


కె.ప్రదీక్, కొప్పోలు రోడ్డు, ఒంగోలు


నందిని, ఒంగోలు


నాగిశెట్టి నాగమణి, వలపర్ల, మార్టూరు మండలం


పాదిలి మహేష్‌బాబు, కేశవస్వామిపేట, ఒంగోలు


కిలారి చిత్ర హాసిని, ఒంగోలు


బి.జయంత్, రామ్‌నగర్, ఒంగోలు

జై..జై.. వక్రతుండా!

జిల్లా వ్యాప్తంగా వినాయకచవితి సంబరాలు

కనిగిరి: మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద మట్టి వినాయకునికి పూజలు



టంగుటూరు: జమ్ములపాలెంలో..



పుల్లల చెరువులో..



పర్చూరు: పడమటి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



చీమకుర్తిలో కొలువుదీరిన బొజ్జ గణపయ్య



గణాధిపతి అయిన వినాయకుడు తల్లి కోసం తండ్రినే ఎదిరించాడు. అందుకే తన ప్రేమతో వరాలు పొందాడు. ఇలా సమస్త గణాలకు అధిపతి అయ్యాడు. అందుకే సర్వ విఘ్నాలు పోవాలంటే ముందుగా ఆయన్ని తలచుకోవడం తప్పనిసరైంది. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా మండపాల్లో గణాధిపతి ప్రతిమలు ఉంచి విశేష పూజలు చేశారు. తొలి రోజు వర్షం పడినప్పటికీ భక్తులు భారీగా తరలివచ్చారు. శనివారం కొన్ని విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు భజనలు.. ప్రత్యేక కార్యక్రమాలను నవరాత్రుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

సాక్షి ఒంగోలు

గిద్దలూరు: పల్లకీలో ఊరేగేందుకు సిద్ధంగా ఉన్న వినాయకుడు




ఒంగోలు: రాజాపానగల్ రోడ్డులో ముఖద్వారం

మార్కాపురం: పూలసుబ్బయ్య బజార్‌లో..




ఒంగోలు: నెల్లూరు బస్టాండ్ సెంటర్ భక్తులు


వినాయక చవితి సందర్భంగా ఒంగోలు లోని గాంధీ రోడ్డులో పచ్చదనం మధ్య అలంకరించిన స్వామి విగ్రహం


ఒంగోలు: జక్రయ్య హాస్పిటల్ రోడ్డులో వెదురు బుట్టలు, చాటలు ,విసనకర్రలతో లంబోదరుడు


రాచర్ల: రామన్న కతువ వద్ద నిమజ్జన ఉత్సాహం